


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

మేం స్వార్థం కోసం కూటమి ఏర్పాటు చేయలేదు. ప్రజల మేలు కోసమే మేం కూటమి కట్టాం. ప్రజలు కూడా మాకు అండగా నిలబడాలి. పవన్ సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ హీరోనే. చాలా బెదిరింపులు వచ్చినా పవన్ ధైర్యంగా నిలబడ్డారు. బాబాయ్‌పై గొడ్డలివేటు ఎవరు వేశారో జగన్ జవాబు చెప్పాలి. జవాబు చెప్పాకే ప్రజలను జగన్ ఓటు అడగాలి. ఐదేళ్లుగా విధ్వంసం, అవినీతి, రౌడీ రాజకీయాలు చేశారు. జాబ్ రావాలంటే.. కూటమి ప్రభుత్వం రావాలి.

- నారా చంద్రబాబునాయుడు

హత్యాయత్నం కేసులో బొండాను ఇరికించే కుట్ర
- వర్ల రామయ్య

5

రైతులను దగా చేసిన జగన్: మర్రెడ్డి

9

సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి సస్పెన్షన్

7



నేడు ఆలూరు, రాయదుర్గంలో
## చంద్రబాబు ప్రజాగళం సభలు

2

చంద్రబాబు చేతుల మీదుగా
## 21న అభ్యర్థులకు బీ ఫామ్‌లు

2

## సీఎస్, నిఘా బాస్‌లపై త్వరలో ఈసీ నిర్ణయం
- సీఈఓ

5

# జగన్‌పై రాయి కేసులో
# సతీష్ అరెస్ట్, రిమాండ్

- కేసులో ఏ2గా వేముల దుర్గారావు
- సతీష్ మైనర్ అంటూ న్యాయవాది వాదన
- ఆధార్ ప్రాతిపదిక తీసుకోవాలని అభ్యర్థన
- మున్సిపల్ సర్టిఫికెట్‌ను పరిగణించిన కోర్టు
- పోలీస్ అదుపులో ఆరుగురు కాలనీవాసులు
- వాళ్లను బహిర్గతపర్చమంటూ మరో పిటీషన్
- నిన్నటి వైసీపీ స్క్రిప్ట్‌కు తాజా పోలీస్ ట్విస్ట్
- పోలీస్ రిపోర్టును ఈసీకి నివేదిస్తున్నామన్న మీనా
- జగన్‌పై రాయి కేసు కొలిక్కివచ్చినట్టేనా?

3



విజయవాడ ప్రిన్సిపుల్ సివిల్ జడ్జి కోర్టుకు సతీష్‌ను తీసుకెళ్తున్న పోలీసులు

# విజయదుందుభి మోగించాలి

- కుప్పం నేతలతో భేటీలో భువనేశ్వరి
- చంద్రబాబు తరపున నేడు భువనమ్మ నామినేషన్



2



జాతరను తలపించిన
# లోకేష్ నామినేషన్ ర్యాలీ

- తండ్రి బాటలోనే యువనేత నామినేషన్
- లోకేష్ తరపున నామినేషన్ వేసిన కూటమి నేతలు
- 2 సెట్లు దాఖలు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు

4



## జగన్ మాటలకు అర్థాలు వేరులే

- ఆయన్ని తల్లిచెల్లే విశ్వసించరు అయినా విశ్వసనీయతేనేనంటాడు
- నా ఎస్సీ... నా మైనారిటీ అంటాడు విషపు మద్యం పోసి వేల ప్రాణాలు తీశాడు
- పేదల ఉద్ధారకుడనంటాడు పేదల్ని నిరుపేదలుగా చేశాడు
- పాపం పసివాడులా నటిస్తాడు పాషాణిలా కిరాతకుల్ని కాపాడుతుంటాడు
- ప్రజలంతా తన వెంటేనంటాడు అయితే గులకరాయి సానుభూతినటనెందుకు?
- తన దుష్ట లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే పందసార్లు చెప్పడం జగన్ నైజం

- గురజాల



75వ పడిలోకి అడుగుపెడుతున్న నిత్య యవ్వనుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రేపు చైతన్య రథం ప్రత్యేక సంచిక అందుకోండి. ఆనందించండి.

ప్రజాకూటమి × రాక్షస కూటమి
# ధర్మయుద్ధానికి మోగిన నగారా!

- నవ్యాంధ్ర నాటి మహర్దశ ప్రజాకూటమి లక్ష్యం
- నేటి దుర్దశ కొనసాగింపే జగనాసుర కూటమి లక్ష్యం
- ప్రజలచేత, ప్రజల కొరకు ప్రజాకూటమి
- దోపిడీదారులు, అక్రమార్కులు, అరాచక శక్తుల రాక్షస కూటమి
- ధర్మమే గెలవాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష

7

## నేడు ఆలూరు, రాయదుర్గంలో
# చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు, అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొననున్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి చంద్రబాబు మధ్యాహ్నం 1.25 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఆలూరు చేరుకుంటారు. 3.00 గంటలనుంచి సాయంత్రం 4.30 వరకు ఆలూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీఆర& అంబేద్కర్ సర్కిల్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. సభానంతరం ఆలూరు నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్ చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు కణేకల్ బస్టాండ్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొని, కణేకల్‌లోని శ్రీవిద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో రాత్రికి బస చేస్తారు.

## చంద్రబాబు చేతుల మీదుగా
# 21న అభ్యర్థులకు బీ ఫామ్‌లు

అమరావతి: టీడీపీ అభ్యర్థులకు పార్టీ అధినేత చంద్రబాబు ఈ నెల 21న స్వయంగా బీ ఫామ్‌లు అందజేయనున్నారు. పార్టీ జోనల్ ఇన్‌ఛార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జోనల్ ఇన్‌ఛార్జిల ద్వారా బీఫామ్‌లు ఇప్పించాలని తొలుత భావించినప్పటికీ... అభ్యర్థులు సెంటిమెంట్‌గా భావిస్తారనే సూచన మేరకు నిర్ణయం మార్చినట్లు సమాచారం. పొత్తులో భాగంగా టీడీపీ పోటీ చేస్తున్న 144 అసెంబ్లీ, 25 పార్లమెంట్ అభ్యర్థులకు తన చేతులమీదుగా బీఫామ్‌లను చంద్రబాబు ఇవ్వనున్నారు. అధినేతతో గురువారం జరిగిన సమావేశంలో జోనల్ ఇన్‌ఛార్జిలు దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాస్‌రెడ్డి, మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, బొబ్బిలి చిరంజీవి, యనమదల రవి, దీపక్‌రెడ్డి, కోవెలమూడి నాని పాల్గొన్నారు. అభ్యర్థుల్ని గెలిపించే బాధ్యత జోనల్ ఇన్‌ఛార్జిలు తీసుకోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# టీడీపీలో చేరిన భీమిలి, జీడీ నెల్లూరు వైసీపీ నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు





అమరావతి(చైతన్యరథం): భీమిలి, జీడి నెల్లూరు నియోజకవర్గాల వైసీపీ నేతలు గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకట్రావుతో పాటు విశాఖ జిల్లా చిరంజీవి(చిరు)సేవా సంఘం అధ్యక్షుడు దుక్క కృష్ణాయాదవ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచులు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షులు గడిదేశ సూర్యబాబు టీడీపీలో చేరారు. ఇక జీడీ నెల్లూరు నుండి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# విజయదుందుభి మోగించాలి

## కుప్పం నేతలతో భేటీలో భువనేశ్వరి • చంద్రబాబు తరఫున నేడు భువనమ్మ నామినేషన్

కుప్పం(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున తొలిసారిగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ వేయనున్నారు. మధ్యాహ్నం 1.27 గంటలకు చంద్రబాబు తరఫున భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేస్తారు. ఇందుకోసం శుక్రవారం సాయంత్రం ఆమె కుప్పం చేరుకున్నారు. అంతకుముందు బెంగళూరు విమానాశ్రయానికి చేరు కున్న భువనేశ్వరికి ఎమ్మెల్సీ శ్రీకాంత్, పార్టీ నాయ కులు ఘనస్వాగతం పలికారు. అక్కడినుండి ఆమె రోడ్డు మార్గంలో కుప్పం పీఈఎస్ మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌కు చేరుకుని పార్టీ నాయకులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలుతగా కుప్పం తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారాలు తెలిపారు. మా కుటుంబంతో కంటే మీతోనే చంద్రబాబు అత్యధిక సమయం గడిపారు.. మీరు ఆయనతో దగ్గరగా ఉన్నారు.. చంద్రబాబు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయనకు ఓ టీమ్ అవసరం అన్నారు. కుప్పం ప్రజలు ఇక్కడి పరిస్థితులు చక్కదిద్ది, చంద్రబాబును భారీ మెజారిటీతో గెలిపించడానికి కంకణబద్ధులు కావాలని భువనేశ్వరి అన్నారు.





### భువనమ్మ రావటం సంతోషంగా ఉంది

కుప్పం టీడీపీ ముఖ్యనేతలు మాట్లాడుతూ 7సార్లు చంద్రబాబును మేం గెలిపించుకున్నాం..మాకు ఆయనపై అంత నమ్మకం అన్నారు. ప్రతి ఓటరు చందాలు వేసుకుని మా చంద్రన్నకు నామినేషన్ ఫీజులు కట్టి నామినేషన్ వేసుకునేవాళ్లం. ఎందుకంటే చంద్రన్న మా కుటుంబ సభ్యుడు. చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి భువనమ్మ రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు.

### కుప్పం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు

చంద్రబాబును వరుసగా 7సార్లు కుప్పం ప్రజలు ఆశీర్వదించారు ఈ విషయాన్ని మా కుటుంబం ఎప్పటికీ మరచిపోదు. కుప్పం ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. చంద్రబాబు కుప్పంలో ఏ ఒక్కరినీ మర్చిపోరు. పతి ఒక్కరికీ న్యాయం చేస్తారని నా ప్రగాఢ విశ్వాసం. కుప్పంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండేలా చంద్రబాబు చూస్తారు. గత ఐదేళ్లుగా కుప్పం ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఎదుర్కోని విధంగా నిర్బంధాలు ఎదుర్కొన్నారు. అక్రమ కేసులను భరించారు. వైసీపీ దాష్టీకాలను తట్టుకుంటూ.. దీటుగా ఎదుర్కొంటూ పసుపు జెండాను నిలబెడుతూ వస్తున్న కుప్పం కుటుంబ సభ్యులకు నా ప్రత్యేక ధన్యవాదాలు. రానున్న ఎన్నికల్లో కుప్పం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం విజయ దుందుభి మోగించాలి. రాష్ట్ర ప్రజలు, మన కార్యకర్తల కుటుంబాల కోసం నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేపట్టి పూర్తిచేశాను. కుప్పం కుటుంబ సభ్యుల సమక్షంలో చంద్రబాబు తరపున నామినేషన్ వేస్తానని నేను అడగడంతో ఆయన ఒప్పుకున్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు. చంద్రబాబు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కుప్పం కుటుంబ సభ్యులు కదలి రావాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం

# జగన్‌పై రాయి కేసులో సతీష్ అరెస్ట్, రిమాండ్



విజయవాడ ప్రిన్సిపుల్ సివిల్ జడ్జి కోర్టుకు సతీష్‌ను తీసుకెళ్తున్న పోలీసులు

- కేసులో ఏ2గా వేముల దుర్గారావు
- సతీష్ మైనర్ అంటూ న్యాయవాది వాదన
- ఆధార్ ప్రాతిపదిక తీసుకోవాలని అభ్యర్థన
- మున్సిపల్ సర్టిఫికెట్‌ను పరిగణించిన కోర్టు
- పోలీస్ అదుపులో ఆరుగురు కాలనీవాసులు
- వాళ్లను బహిర్గతపర్చమంటూ మరో పిటీషన్
- నిన్నటి వైసీపీ స్క్రిప్ట్‌కు తాజా పోలీస్ ట్విస్ట్
- పోలీస్ రిపోర్టును ఈసీకి నివేదిస్తున్నామన్న మీనా
- జగన్‌పై రాయి కేసు కొలిక్కివచ్చినట్టేనా?

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌పై రాయి విసిరిన కేసులో అనుమానితుడుగావున్న సతీష్ అరెస్టయ్యాడు. సతీష్‌ను లోతుగా ప్రశ్నించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేస్తూ గురువారం మధ్యాహ్నం విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరుపర్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు సతీష్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. ఇరువర్గాల తరపున కోర్టులో వాదనలు జరిగాయి. అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తి మైనర్ అని, అతనికి నేర చరిత్ర లేదని నిందితుడి తరఫు న్యాయవాది సలీం వాదించారు. రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెడతారా? అని వాదిస్తూ.. 307 సెక్షన్ ఈ కేసులో వర్తించదని కోర్టు దృష్టికి తెచ్చారు. సతీష్‌కు సంబంధించి పోలీసులు తయారుచేసిన రికార్డులోని పుట్టిన తేదీ వివరాలు.. అతని ఆధార్‌లోని తేదీకి తేడా ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. ఆధార్ కార్డులో పుట్టినతేదీని పరిగణనలోకి తీసుకోవాలని న్యాయవాది సలీం కోరారు. దీనికి పోలీస్ తరపు న్యాయవాది వాదన వినిపిస్తూ దురుద్దేశపూర్వకంగానే రాయితో సీఎంపై దాడి చేశారన్నారు. హత్యాయత్నం సెక్షన్ వర్తిస్తుందని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. పుట్టిన తేదీకి సంబంధించి మున్సిపల్ అధికారులు ఇచ్చిన ధ్రువపత్రాన్ని పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. నిందితుడికి మే 2వరకు 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో సతీష్‌ను నెల్లూరుకు తరలించినట్లు సమాచారం. ఈ కేసులో దుర్గారావును ఏ2గా పోలీసులు చేర్చారు. అలాగే, సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్న విషయం తెలిసిందే.

### మా పిల్లల ఆచూకీ చెప్పండి

ఇదిలావుంటే, రాయి వ్యవహారంపై విజయవాడ కోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురి వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం పిటిషన్ వేశారు. కేసులో నిజాల నిగ్గు తేల్చేందుకు న్యాయవాది కమిషనరును నియమించాలని అభ్యర్థించారు. మరోపక్క ఇంకెవరిని ఇరికిస్తారో అనే భయంతో కాలనీ వాసులు కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని, రెండు, మూడు వీధులు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయని పిటీషన్‌లో పేర్కొన్నట్టు తెలుస్తోంది. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం సెర్చ్ వారెంట్ జారీ చేసింది. సెర్చ్ వారెంట్ మేరకు అడ్వొకేట్ కమిషనర్ నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. పోలీస్ స్టేషన్‌లో అనుమానితులు ఉన్నారో, లేదో పరిశీలించనున్నారు.

### వైసీపీ స్క్రిప్ట్‌కు పోలీస్ ట్విస్ట్!

సీఎం జగన్‌పై రాయి ఉదంతానికి సంబంధించి పోలీస్ దర్యాప్తులో రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటోంది. సంచలమైన కేసులో దర్యాప్తు వివరాలు మీడియాకు ఇవ్వకుండా జాగ్రత్తపడుతున్న పోలీస్ బాస్‌లు, లీకుల సమాచారాన్నే బయటకు వదులుతున్నారు. నిజానికి -పాలకపక్ష ఇలాకా పత్రిక సాక్షిలో.. గురువారం సాయంత్రం పోలీసులు మీడియా సమావేశం నిర్వహించి పూర్తి దర్యాప్తు వివరాలు వెల్లడిస్తారంటూ ఓ కథనాన్ని గురువారంనాటి సంచికలో ప్రచురించింది. అయితే సాక్షి ప్రచురించినట్టు పోలీసులు గురువారం మీడియా సమావేశం నిర్వహించకుండా మీడియాకు ముఖం చాటేశారు. అదుపులోవున్న అనుమానితుడిని నిందితుడిగా పేర్కొంటూ నేరుగా కోర్టుకు హాజరుపర్చారు. పోలీసుల ట్విస్ట్‌కు కారణం -విపక్షం సంధిస్తున్న ప్రశ్నలకు సరైన సమాధానం లేకపోవడమేనని తెలుస్తుంది.

సాక్షి కథనాలు, పోలీసుల దర్యాప్తు తీరు చూస్తుంటే.. పాలకపక్షం స్క్రిప్ట్‌నే పోలీసులు అనుసరిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య గురువారం మధ్యాహ్నం మీడియా సమావేశం నిర్వహించారు. సాక్షి ప్రచురించిన కథనంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ.. కేసుపై పలు ప్రశ్నలు సంధించారు. జగన్‌ను గాయపర్చినట్టు పోలీసులు చెబుతున్న గులకరాయి లేదా సిమెంట్ పెంకు దొరికిందా? దొరికితే ఎక్కడుంది? ముఖ్యమంత్రిని గాయపర్చిన పనిముట్టు (ఆయుధం) ఆచూకీ లభించకుండానే అనుమానితులపై కేసులు ఎలా నిర్ధారిస్తున్నారు? సంఘటన జరిగిన వెంటనే రాయిని పోలీసులు ఎందుకు వెతకలేకపోయారు? ఇదంతా పోలీస్ నిర్లక్ష్యం వల్ల తలెత్తిన భద్రతా వైఫల్యమా? అధికార పార్టీ సానుభూతి స్క్రిప్టా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఇదికాకుండా దర్యాప్తునకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదిస్తున్నామని, ఎన్నికల అధికారి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెబ్తోన్న పోలీసులు, అదే సమాచారాన్ని మీడియాకు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? ఈ ప్రశ్నలకు పోలీస్ బాస్‌లు సమాధానం చెప్పాలంటూ మీడియా సమావేశంలో నిలదీశారు.

జగన్‌ను గాయపర్చిన రాయి దొరకలేదని చెప్పడానికి ఇబ్బంది పడుతున్న పోలీస్ బాస్‌లు.. అడ్డంగా దొరికిపోయే పరిస్థితి రావడంతో సాక్షి స్క్రిప్ట్‌ను స్కిప్ చేసి సొంత నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పురోగతి లేని కేసు దర్యాప్తులో పోలీసులు రోజుకో ట్విస్ట్ తీసుకుంటుండటంతో - పాలకపక్షం డ్రామా, అందులో పోలీస్ పాత్రపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. దీంతో, ముఖ్యమంత్రిపై రాయి కేసులో రాష్ట్ర ప్రజలు తమ ఆసక్తిమేరకు ఎవరికి తోచిన కథలు వాళ్లు అల్లుకుంటున్నారు.

### రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు?

కేసును మరింత బలోపేతం చేసే సంచలన అంశాలనే పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారన్నది విశ్వసనీయ సమాచారం. జగన్‌ను హత్య చేయడానికే దాడి జరిగిందన్న అంశానికి బలం చేకూరే విధంగా రిమాండ్ రిపోర్టును సిద్ధం చేశారని తెలుస్తోంది. కాల్ డేటా, సీసీ టీవీ ఫుటేజ్‌లో నిందితుడి కదలికలు ఉన్నట్టు పోలీసులు నిర్ధారించే పనిలో ఉన్నారని అంటున్నారు. కేసులో ఏ2గా చేర్చిన తెలుగుదేశం సానుభూతిపరుడు దుర్గారావునూ పక్కాగా ఇరికించేందుకు పోలీస్ స్క్రిప్ట్ సిద్ధమవుతోందన్న సమాచారమూ లేకపోలేదు.

### పోలీస్ రిపోర్టును ఈసీకి నివేదిస్తున్నాం: మీనా

జగన్‌పై రాయి కేసుకు సంబంధించి ఎప్పటికప్పుడు పోలీస్ నుంచి దర్యాప్తు సమాచారం తీసుకుంటున్నట్టు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. ఎన్నికల నిర్వహణపై గురువారం మీడియాతో మాట్లాడిన మీనా.. జగన్‌పై రాయి అంశాన్ని ప్రస్తావిస్తూ.. పోలీసులు అందిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈసీకి నివేదిస్తున్నామని, కేసు సమగ్ర పరిశీలనకు 24న 'పోలీస్ పరిశీలకురాలు' వస్తున్నట్టు వెల్లడించారు. వాస్తవాలను ఆమె సమీక్షించి ఈసీకి రిపోర్టు చేస్తారన్నారు. 'జగన్‌పై రాయి' ఘటనలో పోలీస్ వైఫల్యం, లేక దేనిమీదైనా ఈసీ ఆదేశాల మేరకే చర్యలు ఉంటాయని మీనా స్పష్టం చేశారు.





# జాతరను తలపించిన లోకేష్ నామినేషన్ ర్యాలీ



- తండ్రి బాటలోనే యువనేత నామినేషన్
- లోకేష్ తరపున నామినేషన్ వేసిన కూటమి నేతలు
- 2 సెట్లు దాఖలు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి కూటమి అభ్యర్థి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమం వేలాది కార్యకర్తల కేరింతల నడుమ గురువారం మంగళగిరిలో ఉత్సాహంగా సాగింది. నామినేషన్ దాఖలులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సాంప్రదాయాన్ని లోకేష్ కొనసాగించారు. యువనేత లోకేష్ తరపున కూటమికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు 2సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మంగళగిరి టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ నేతృత్వంలో మధ్యాహ్నం 2.34 గంటలకు రిటర్నింగ్ అధికారి రాజకుమారి గనియాకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఉదయం 10.30గంటల ప్రాంతంలో టీడీపీ-జనసేన-బీజేపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు పాత మంగళగిరి సీతారామ కోవెల వద్దకు చేరుకున్నారు. నారా లోకేష్ నామినేషన్ పత్రాలతో కూటమినేతలు ఆలయంలో పూజలు నిర్వహించగా, వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయం వెలుపల హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో సీతారామకోవెల పరిసరాలు జాతరను తలపించాయి. నామినేషన్ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు టీడీపీ ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి మండలపార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రేఖా సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి జ్యోతిబసు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, గుంటూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇట్టా పెంచలయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకుడు దొంతిరెడ్డి సాంబిరెడ్డి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, సంకా బాలాజీ గుప్త, నైనాల లావణ్య, చాగంటిపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.





## లోకేష్ లక్ష మెజారిటీతో గెలవడం ఖాయం!

నామినేషన్ దాఖలు తర్వాత మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అశేష ప్రజానీకం ర్యాలీకి హాజరయ్యారని ఆనందం వ్యక్తంచేశారు. లోకేష్ లక్ష మెజార్టీతో గెలుస్తారు. ఆయన రాలేకపోయినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే సారథులై కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. ఈ జనసందోహమే విజయానికి సూచిక అని అన్నారు. జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ రోజు మంగళగిరి చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం. స్థానిక ప్రజలకీ పగ్గాలు ఇచ్చే దిశగా నారా లోకేష్ అడుగులు వేశారు. టీడీపీ-జనసేన-బీజేపీ బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు భాగస్వాములయ్యారు. మనకోసం పనిచేసే నారా లోకేష్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ..టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగిందన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. ఎస్.లావణ్య మాట్లాడుతూ.. టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం కోసం 5కోట్లమంది ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. బడుగు, బలహీనవర్గాల చేతులమీదుగా లోకేష్ నామినేషన్ వేయడం... ఆయా వర్గాలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యతకు అద్దం పడుతోందని అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.





## జైత్రయాత్రలా సాగిన నామినేషన్ ర్యాలీ

మంగళగిరి సీతారామ కోవెల వద్ద పూజల అనంతరం పట్టణంలో టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ జైత్రయాత్రలా సాగింది. మంగళగిరి ప్రధాన వీధులు జనంతో హోరెత్తాయి. మండుటెండలో సైతం కార్యకర్తలు, అభిమానులు ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. సీతారామ కోవెల నుంచి మిద్దెసెంటర్, వైష్ణవి కళ్యాణమండపం, పాతబస్టాండు మీదుగా మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీకి అడుగడుగునా మంగళగిరి ప్రజలు సంఘీభావం తెలిపారు. యువతీ యువకులు, వృద్ధులు సైతం డ్యాన్సులు వేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నారా లోకేష్ తరపున నామినేషన్ ర్యాలీకి అడుగడుగునా మహిళలు నీరాజనాలు పట్టారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలసంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై జెండాలు కట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. డప్పు శబ్దాలు,డీజే సౌండ్లు, సంప్రదాయ నృత్యాలతో జనజాతరను తలపించింది. యువనేతకు సంఘీభావంగా ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు భారీగా తరలి వచ్చారు. పసుపుజెండాలు, టోపీలు ధరించి తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరయ్యారు.





# గులక రాయితో మరో 'జగన్నాటకం'

- బ్లూ మీడియా, తొత్తులైన పోలీసులతో తప్పుడు కథనాలు
- బీసీ బిడ్డలను బలిచేసి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర
- టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి ఇరికించే యత్నం
- జగన్ మెప్పుకోసం పోలీసులు పనిచేస్తే మూల్యం చెల్లించుకుంటారన్న వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం):నాడు కోడి కత్తి నాటకం, నేడు గులకరాయి డ్రామాతో జగన్‌రెడ్డి అధికారం కోసం మరో జగన్నాటకానికి తెరలేపారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై హత్యాయత్నం అనేది ఆయన ఆడిన జగన్నాటకం అన్నారు. అదోక పెద్ద డ్రామా. గులకరాయి లేదు, హత్యా ప్రయత్నం లేదు. జగన్ బస్సు యాత్రకు జనం నుండి ఆదరణ లేదు. అందుకే అసహనంతో జగన్‌రెడ్డి జనాల్లో సానుభూతిని పొందేందుకు బూటకపు రాయి డ్రామాకు తెరలేపారని వర్ల రామయ్య అన్నారు. గతంలో కోడికత్తి, వివేకా హత్యను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చారన్నారు. అదే విధంగా నేడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని హత్యా యత్నం జరిగిందని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని వర్ల దుయ్యబట్టారు.

*పోలీసుల దర్యాప్తు వివరాలన్నీ సాక్షి పత్రికలోనే*

విజయవాడ పోలీసు కమిషనర్, సాక్షి పత్రిక ఒకటేనా? అనే అనుమానం కలుగుతోందన్నారు. పోలీసుల దర్యాప్తు వివరాలన్నీ సాక్షి పత్రికలోనే రావడం ఏమిటని ప్రశ్నించారు. సాక్షి తప్పుడు కథనాలు అల్లుతుంటే దానికి పోలీసు అధికారులు జీ హుజూర్ అనటం సబబేనా అని మండిపడ్డారు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలకు అందని సమాచారం ఒక్క సాక్షికే ఎలా చేరుతోందన్నారు. సతీష్ అనే వ్యక్తిని ఈరోజు అరెస్టు చేస్తున్నట్లుగా ఈనాడు, ఆంధ్రజ్యోతిలో రాలేదని.. ఒక్క సాక్షిలోనే ఎలా వచ్చిందన్నారు. పోలీసులు, సాక్షి పత్రిక కలిసి కేసు దర్యాప్తు చేస్తున్నారా అని వర్ల ప్రశ్నించారు.

*అమాయకుల అరెస్ట్‌లపై నోరు విప్పాలి*

ఓ అమాయకుడిని అరెస్టు చేసే ముందు తన ప్రశ్నలకు విజయవాడ సీపీ సమాధానం చెప్పాలన్నారు. జగన్ గులక రాయి ఘటన జరిగి నేటికి 6 రోజులు అవుతోంది... అయినా ఇంతవరకు ఆ రాయి పోలీసులకు ఎందుకు చిక్కలేదన్నారు.

తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుడైన దుర్గారావుపై ఎందుకు పోలీసు విచారణలో థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి ఏం రిపోర్టు పంపారో ఇన్వెస్టిగేషన్ అధికారులు వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అనవసరంగా అమాయకులైన బీసీ వర్గానికి చెందిన వడ్డెర కుర్రాళ్లని బలిచేసి మరోసారి అధికారంలోకి రావడానికి జగన్ కుట్ర పన్నుతున్నారన్నారు. గులక రాయి సంఘటనలో భద్రతా వైఫల్యానికి బాధ్యులైన అయిన సెక్యూరిటీ సిబ్బందిని ఇంకా ఎందుకు సస్పెండ్ చేయలేదు. వారిపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.

*అది హత్యయత్నమా ?*

గతంలో చంద్రబాబుపై విసిరిన రాయి సెక్యూరిటీ ఆఫీసర్‌కు తగిలితే హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదు.? ఎర్రగొండపాలెం చంద్రబాబు పర్యటనలో ఎన్ఎస్ జీ ఉద్యోగి తల పగిలితే హత్యాయత్నం కేసు ఎందుకు పెట్టలేదు.? ఇప్పుడు మాత్రం చిన్న గులకరాయి వచ్చి జగన్‌కు తగిలితే అది హత్యాయత్నమా? ఇదెక్కడి న్యాయం అని వర్ల రామయ్య మండిపడ్డారు.

### ఓటమి భయం... వెల్లంపల్లి పలాయనం

విజయవాడ సెంట్రల్ నుంచి టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుకు గెలుపు ఖాయం అయ్యింది కాబట్టే.. వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ పలాయనం చిత్తగిస్తున్నారని తెలుసుకొని జగన్‌రెడ్డి ఈ గులకరాయి డ్రామాకు పథకం రూపొందించారన్నారు. అందులో భాగంగానే ముందుగా అసలు బస్సులోనుండే బయట కు రాని జగన్.. కరెంట్ కట్ చేయించి బస్సు పైకి వచ్చి నిలబడి... డబ్బులు, సారాయి ఇచ్చి యువతను తరలించి రాయి డ్రామాకు తెర లేపారన్నారు. గులక రాయి దొంగ నాటకం అంతా డ్రామా అని ప్రజలకు తెలిసిపోవడంతో వైసీపీ నాయకులు మౌనం వహించా రన్నారని వర్ల అన్నారు.

### తప్పు చేసి తిప్పలు తెచ్చుకోవద్దు

అధికారం ఎవరికీ సొంతం కాదని.. జగన్ కోసం తప్పటడుగులు వేయొద్దని పోలీసు అధికారులకు వర్ల రామయ్య సూచించారు. అక్కడక్కడా జగన్ మెప్పు కోసం కొంత మంది అధికారులు తప్పటడుగులు వేస్తు న్నారని.. జగన్ కోసం తప్పుడు కేసులు పెట్టి టీడీపీ నేతలను వేధిస్తున్నారని.. తప్పకుండా వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వచ్చే ఎన్నిక ల్లో కూటమిదే అధికారం అన్నారు. అధికారం వచ్చిన వెంటనే ఇలాంటి అధికారులపై చర్యలు ఉంటాయ న్నారు. పోలీసు అధికారులు ప్రజల కోసం పనిచేయాలని వర్ల హితవు పలికారు.

## పెద్దసైకో జగన్, చిన్నసైకో కిట్టు కోసం పేర్ని పాట్లు

- చంద్రబాబుపై అవే చిల్లర మాటలు
- బందరులో బందిపోట్లు.. గంజాయి మూటలు నాని పాపమే
- బ్లేడ్ బ్యాచ్‌తో రాజకీయాలు, యువకుల జీవితాలతో ఆటలు
- పేర్ని నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్



అమరావతి(చైతన్యరథం): పెద్దసైకో జగన్‌రెడ్డి.. మచిలీపట్నంలో పోటీ చేస్తున్న చిన్నసైకో కిట్టు కోసం మాజీమంత్రి పేర్ని నాని మీడియా ముందుకొచ్చి అవే ఊకదంపుడు మాటలు మాట్లాడాడని టీడీపీ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. బందరులో బ్లేడు బ్యాచ్‌లతో రాజకీయాలు చేస్తూ, యువ కుల జీవితాలతో ఆటలాడుతూ.. బందరుకు పూర్వవైభవం తీసుకొచ్చానని నాని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మచిలీపట్నంలో మత్తుకు బానిసలైన యువకుల భవిష్యత్తు గురించి మాట్లాడకుండా తన కొడుకు గంజాయి అమ్ముతున్నాడని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయంటూ, కొడుకు కోసం కారుకూతలు కూస్తున్నాడు. పేర్ని నాని స్వరంలో భయం స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓడిపోతామని తెలుసుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను ఎప్పుడూ బూతులు తిట్టలేదని భుజా లు తడుముకుంటున్నాడు. పేర్ని నాని బూతులు తిట్టాడో లేదో సభ్యసమాజానికి తెలుసు. అధికారం ఉంది కదాని ఇష్టానుసారం మాట్లాడి నేడు అలా అన లేదంటే ప్రజలు నమ్ముతారా?. బందరు కు పూర్వ వైభవం తెచ్చానని మాట్లాడు తున్న నాని ఈ ఐదేళ్లలో బందరు పోర్టు నిర్మాణం పనులు ఎంతశాతం జరిగా యో చెప్పగలడా? శిరోముండనం కేసు లో ప్రధాన నిందితుడని తెలిసి కూడా తోట త్రిమూర్తులకు జగన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఎందుకు కట్టబెట్టాడు. మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎందుకు నిల్చోబెట్టాడు? దీనికి నాని సమాధానం చెప్పాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు.

### వైసీపీ అభ్యర్థి ప్రచార రథం ఢీకొని బాలుడు మృతి

రాజాం: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాంలో విషాదం చోటు చేసుకుంది. వైసీపీ అభ్యర్థి తలే రాజేష్ ప్రచార రథం ఢీకొని పదేళ్ల బాలుడు మృతి చెందాడు. ప్రచార రథం ఢీకొట్టడంతో బాలుడు భరద్వాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ భరద్వాజ్ మృతి చెందాడు.

## ఎర్రచందనం స్మగ్లర్‌కు వైసీపీ టికెట్టా?

**- నిలదీసిన తెలుగుయువత నేత వరుణ్**

అమరావతి(చైతన్యరథం): తిరుమల వన సంపదను కొల్లగొట్టినవారికి వైసీపీ టికెట్ ఎలా ఇస్తారని తెలుగుయువత నేత వరుణ్ ప్రశ్నించారు. వైసీపీ తరఫున చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డికి టికెట్ ఇవ్వటంపై వరుణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దాదాపు 17 కేసులున్న విజయానంద రెడ్డి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేశాడు. ఈయన గత కొంతకాలంగా ఎర్రచందనం స్మగ్లింగ్‌లో సంపాదించిన డబ్బుతో రాజకీయ నాయకుడి ముసుగు వేసుకున్నాడు. ఇప్పుడు ప్రజాప్రతినిధి అవతారమెత్తి చిత్తూరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. ఇతని గత చరిత్ర పరిశీలిస్తే ఎన్నో కేసులు ఉన్నాయి. పీలేరులో ఐపీసీ సెక్షన్లు 379, 353 కింద అక్రమంగా ఎర్రచందనం తరలించడంపై కేసు నమోదయింది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు 15 ఉండగా, అక్రమ మద్యం సరఫరా కేసులు 2 నమోదై ఉన్నాయి. ఇలా మొత్తం 17 కేసులు ఆయనపై ఉన్నాయి. గంగాధర నెల్లూరు, కేవీపల్లి పోలీస్ స్టేషన్, చిత్తూరు వన్‌టౌన్ లో, చిత్తూరు టు టౌన్ పోలీసు స్టేషన్ లో, గుడిపాల, ఎస్ఆర్ పురంలో, బంగారుపాళెంలో రెండు కేసులుండగా.. రెండు అక్రమ మద్యం రవాణా కేసులున్నాయి. ఎన్నికలప్పుడు అక్రమ మద్యం రవాణా చేసిన కేసు బలంగా ఉంది. విజయానందరెడ్డికి ఎల్ఎల్‌బి అని పిలుస్తారు. ఎల్ అంటే లిక్కర్, ఎల్ అంటే లాటరీ, బి అంటే బెట్టింగ్. ఈ మూడు వ్యవహారాల్లో ఈయన దిట్ట. కాగా ఈయన చిత్తూరు ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సమాజాన్ని సర్వ నాశనం చేశాడు. ఈయన ప్రజాప్రతినిధి అవతారమెత్తి ఎమ్మెల్యే అవుదామని ఎన్నికల బరిలోకి దిగుతున్నాడు. ఇందులో భాగంగానే గురువారం నామినేషన్ కూడా దాఖలు



చేశాడు. నీచ చరిత్ర ఉన్న ఇటువంటి వ్యక్తికి జగన్ ఎలా టికెట్ ఇచ్చాడని వరుణ్ ప్రశ్నించారు.

### ఇలాంటి వ్యక్తిని గెలిపిద్దామా..

చిత్తూరు ప్రజల పట్ల, ప్రజాస్వామ్యం పట్ల జగన్ రెడ్డికి గౌరవం లేదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారు? తిరుమల శేషాచల అడవుల్లో విస్తృతంగా దొరికే ఎర్రచందనం సంపదను ఈ విజయానందరెడ్డి దోచుకుని, కొన్ని వందల కోట్ల రూపాయల మేర సొమ్ము చేసుకున్నాడు. చిన్నచిన్న స్మగ్లర్ లకు ఈయనే బాస్. కొన్నేళ్ల క్రితం అతన్ని అరెస్టు చేయాలని పోలీసులు ప్రయత్నించి, చివరకు విమానంలో ఎక్కుతుండగా అరెస్టు చేసి కొద్ది రోజులు పీలేరు జైల్లో, మరొకొన్ని రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారు. అక్కడ కూడా జైలు అధికారులను ప్రలోభపెట్టి, వీఐపీలకు అందించే వైద్యసౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నాడు. ఇటువంటి వ్యక్తినా మనం అసెంబ్లీకి పంపేది అని ప్రతి ఒక్కరు ఆయనను చీదరించుకుంటున్నారు. చిత్తూరు ప్రజలు ఇటువంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపేంత అమాయకులు కాదు. గంగాధర నెల్లూరులోని గ్రానైట్ క్వారీల ఓనర్లను కొట్టి, బెదిరించి బినామీలకు కట్టబెట్టాడు. ఇలాంటి వ్యక్తులకు రాజకీయ సమాధి కట్టాలని వరుణ్ అన్నారు.

### నేరగాళ్లు మనకు అవసరమా?

విజయానందరెడ్డిని ఫోర్ ట్వంటీ అని నేను అనడం కాదు.. సీఐడీనే ఇతనిపై 420 కేసు నమోదు చేసింది. ఇన్ని దారుణాలు చేసి సిగ్గులేకుండా ఓట్లడుగుతున్నాడు. టికెట్ దక్కిన అనర్హుల్లో మొదటి వ్యక్తి విజయానందరెడ్డి. దుర్మార్గులు, దోపిడీదారులు, స్మగ్లర్లకే జగన్ టికెట్లు కట్టబెట్టారనడానికి ఇదే నిదర్శనం. ఒక కరుడుగట్టిన నేరస్థుడిని చిత్తూరు ప్రజల నెత్తిన పెట్టి ఇతడినే మీ ఎమ్మెల్యేగా ఎన్నుకోండని జగన్ చెప్పడం విడ్డూరం. చిత్తూరు ప్రజలు అమాయకులు కారు. ఇలాంటి వ్యక్తుల్ని చాలామందిని గతంలో టీడీపీ కాలగర్భంలో కలిపేసింది. పరిశ్రమల గురించి, నీటి సమస్యపై, నిరుద్యోగులకు ఉపాధి కల్పించటంపై ఆలోచించే నాయకుడు మనకు కావాలి. ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డి మనకు అవసరమా? కల్తీ మద్యం రవాణా చేసే వ్యక్తి మనకు కావాలా? ఈయన పేరు చెబితే చిత్తూరుకు రావాల్సినవి కూడా రావు. కంపెనీలు, పరిశ్రమలు తెచ్చే స్థాయి ఇతనికి లేదు. నేర చరిత్ర, నేర ప్రవృత్తి కలిగినవారు చిత్తూరుకు ఏం తెస్తారు, ఏం సాధిస్తారు? చిత్తూరు ప్రజలు ఏకమై జాగృతమవ్వాలి. మన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించేవారినే మనం గెలిపిద్దాం. విజ్ఞతతో ఓటెయ్యాలి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్‌రావు సామ్యుడని గుర్తించాలి. నవసమాజ స్థాపన కోసం, ఆర్థిక, సామాజిక పురోగతి కోసం పాటుపడే వ్యక్తులనే ఎన్నుకుందామని టీడీపీ నేత వరుణ్ పిలుపు ఇచ్చారు.

## ప్రజాకూటమి X రాక్షస కూటమి

# ధర్మయుద్ధానికి మోగిన నగారా!

- నవ్యాంధ్ర నాటి మహర్దశ ప్రజాకూటమి లక్ష్యం
- నేటి దుర్దశ కొనసాగింపే జగనాసుర కూటమి లక్ష్యం
- ప్రజలచేత, ప్రజల కొరకు ప్రజాకూటమి
- దోపిడీదారులు, అక్రమార్కులు, అరాచక శక్తుల రాక్షస కూటమి
- ధర్మమే గెలవాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష

నవ్యాంధ్రలో ఎన్నికల కురుక్షేత్రానికి నగారా మోగింది. నిన్నటి నుండి నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. ప్రధానంగా రెండు కూటములు తమ తమ అభ్యర్థులను మోహరించటం ప్రారంభించాయి. ఒకటి ప్రజా కూటమి కాగా, రెండోది రాక్షస కూటమి. ప్రజల కోసం, ప్రజల తరపున తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ప్రజాకూటమిగా ఏర్పడ్డాయి. అటువైపున.. గత ఐదేళ్లుగా నవ్యాంధ్ర ప్రజలను నానా హింసలకు గురిచేసి, అడ్డూ, అదుపు లేకుండా అందిన కాడికి దోచేసి, ప్రజలను పీల్చి పిప్పి చేసిన జగనాసుర కూటమి.. అదే రాక్షస కూటమి.

రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎన్నికల కురుక్షేత్రంలో నాలుగు కోట్ల మందికి పైగా ఉన్న ఓటర్లే సైనికులు. నాటి మహాభారత యుద్ధంలా నేటి ధర్మయుద్ధంలో సైనికులు 18 రోజులు పోరాటం చేయరు. కేవలం ఒకే రోజే జరిగే పోరాటం మే 13న. అందుకు నిన్నటి నుండి సన్నాహకాలు మొదలయ్యాయి. కీలకమైన బ్యాలెట్ పోటీకి ఇక మిగిలింది 24 రోజులే. అభ్యర్థి పత్రాలు, వాటి పరిశీలన, ఉప సంహరణల తర్వాత 14 రోజులపాటు ప్రచార యుద్ధం జరుగుతుంది. ఈ సమయమంతా ఓటర్లు అతి మెలకువతో ఉండి ఏ కూటమి వైపు నిలబడాలో మే 13న ఎవరికి ఓటు వేయాలో అనే అంశంపై తగు నిర్ణయానికి వస్తారు. అలనాటి కురుక్షేత్ర సంగ్రామంలో ధర్మమే గెలిచింది. నేటి నవ్యాంధ్ర ఎన్నికల భారతంలో కూడా అదే జరగాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష.

### ఎందుకీ పోరాటం

నవ్యాంధ్ర ఏర్పడి 10 సంవత్సరాలవుతోంది. ఈ పయనం రెండు దశలుగా సాగింది. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్లు ఒక మహర్దశ కాగా.. జగన్ రెడ్డి పాలనలోని ఈ ఐదేళ్లు ఒక దుర్దశ అన్న అభిప్రాయం రాష్ట్ర ప్రజల మనసుల్లో ఇప్పటికే బలంగా పాతుకుపోయింది. తిరిగి మహర్దశను కల్పించడానికి ప్రజా కూటమి నడుం బిగిస్తే గత ఐదేళ్ల దుర్దశను కొనసాగించటానికి జగనాసుర కూటమి తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఎటువంటి దశ కావాలో రాష్ట్ర ప్రజలు మే 13న తీర్పునిస్తారు. ఈ ఎన్నికల పోరాటం స్థూలంగా.. మంచికి చెడుకు మధ్య,ధర్మానికి అధర్మానికి నడుమ, అభివృద్ధికి విధ్వంసాలకు మధ్య, నాగరికత.. అనాగరికతల నడుమ, ప్రజాస్వామ్యానికి అరాచకత్వానికి మధ్య, పేదల గౌరవం.. అవమానాల నడుమ, స్వర్ణయుగం.. రాతియుగాల మధ్య, ప్రజా సేవకులు.. ప్రజా భక్షకుల నడుమ, పేదల ఉన్నతి..పెత్తందారీ మానసికతల మధ్య జరుగుతోంది. కనుక నవ్యాంధ్ర భవితకు ఇవి ఎంతో కీలకమైన ఎన్నికలు.

### నాటి మహర్దశ

పురిటి కష్టాల్లో నుంచి పురుడు పోసుకున్న నవ్యాంధ్ర పురోగతికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పటిష్టమైన విధానాలు, ప్రభావశీల పథకాలను రూపొందించి, వాటి అమలును పరుగులెత్తించారు. తనపై ప్రజలు ఉంచిన నమ్మకం మేరకు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగిరపరిచారు. పోలవరం నిర్మాణం రేయింబవళ్లు సాగేలా చూశారు. విభజన చట్టంలోని అన్ని అంశాలపై చకచకా పనులు జరిగాయి. యువత, మహిళలు, రైతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రత్యేక ప్రయోజనాల కోసం విశిష్ట కార్యక్రమాలు అమలయ్యాయి. లక్షలాది కోట్ల పెట్టుబడులతో పారిశ్రామికాభివృద్ధి వేగంగా జరిగింది. యువత నైపుణ్యాభివృద్ధి పథకాలు, స్వయం ఉపాధి, స్వావలంబనకు అందిన మద్దతుతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విరివిగా లభించాయి. రాష్ట్ర విభజనతో భవిష్యత్తు పట్ల తీవ్ర అభద్రతకు గురైన ప్రజలకు చంద్రబాబు కృషితో గట్టి భరోసా లభించింది. రాజ్యాంగ స్ఫూర్తితో పాలన సాగింది. వ్యక్తి స్వేచ్ఛ, గౌరవం, హక్కులకు పెద్దపీట వేయటం జరిగింది. అనతి కాలంలోనే నవ్యాంధ్ర పయనం దేశ విదేశాల దృష్టిని ఆకర్షించింది. నేటి పోటీ యుగంలో నవ్యాంధ్ర శీఘ్రతర ప్రగతి ప్రయాణానికి బలమైన పునాదులు పడ్డాయి. అదొక మహర్దశ!

### నేటి దుర్దశ

It is too good to last for Long అని ఒక ఆంగ్ల సామెత. అంటే.. ఏదైనా ఒక మంచి ప్రయత్నంకానీ, బృహత్కార్యంకానీ ఎక్కువ కాలం నిలబడదని. నవ్యాంధ్ర విషయంలో అదే జరిగింది. 2014-19 కాలంలో చంద్రబాబు చేసిన మంచికి చెడు రోజులొచ్చాయి. గత ఎన్నికల్లో మోసపు ముద్దులు, అసత్యాలతో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారు. వెంటనే చీకటి రోజులు ప్రారంభమయ్యాయి. జగనాసుర విధ్వంసం నవ్యాంధ్రలో శివాలెత్తి చిందులేసింది. రాజధాని కనుమరుగైంది. పోలవరం నీట మునిగింది. పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రాన్ని వీడి పరారయ్యాయి. రహదారులు మృత్యుబాటలుగా మారాయి. అభివృద్ధి అడ్రసే లేకుండా పోయింది. బటన్ నొక్కుడు అనే ఏకసూత్ర విధానంతో సంక్షేమం సంక్షోభంలో పడగా రాష్ట్రం అప్పుల దిబ్బ అయింది. సగటు మనిషి జీవితం అత్యంత భారమైంది. అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయి. యువత నైరాశ్యంలో మునిగి గంజాయి, డ్రగ్స్‌కు బానిసలయ్యారు. పౌరుల స్వేచ్ఛ, ప్రశ్నించే హక్కు, వ్యక్తిగత గౌరవం అణచివేతకు గురయ్యాయి. దళితులపై నిరంతర దాడులు సాగాయి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయి. ఇసుక, మద్యం, గనులు, భూములు అన్నీ దోపిడికి గురయ్యాయి. చంద్రబాబు హయాంలో 3,600కిలోమీటర్ల పాదయాత్ర చేసిన జగన్ ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు స్వేచ్ఛను హరించారు. ప్రతిపక్ష నాయకునికి రక్షణ లేకుండా చేశారు. వెరసి.. నవ్యాంధ్ర బ్రాండ్ నాశనమైంది. ఇది నేటి దుర్దశ.

### ప్రజా కూటమి

జగన్ దెబ్బకు విలవిలలాడిన రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారు. అహంకార జగన్ రెడ్డిని ఓడించేందుకు ఈ ఎన్నికల్లో విస్తృత ప్రతిపక్ష కూటమి ఏర్పాటును ఆశించారు. విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అండ కీలకం కనుక బీజేపీ కూడా కూటమిలో చేరాలని ఆశించారు. జగన్ వ్యతిరేక ఓటు చీలకూడదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తపించారు. ఈ మేరకే తెదేపా, భాజపా, జనసేన కూటమి ఏర్పడింది. ఇది ప్రజలు కోరుకున్న కూటమి. ప్రజా కూటమి. ఈ కూటమి గెలుపే రాష్ట్ర ప్రజల గెలుపు. నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం ఏర్పడిన కూటమి. ధర్మ రక్షణ కోసం ఏర్పడ్డ కూటమి. ఈ కూటమిది పాండవపక్షం.

### రాక్షస కూటమి

సింహం సింగిల్‌గా వస్తుందంటూ ముఖ్యమంత్రి జగన్ అహంకారంతో విర్రవీగుతున్నారు. తానొక్కడినేనంటూ కూటమిపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది వాస్తవం కాదు. ఆయనది బలమైన జగనాసుర కూటమి.. రాక్షస కూటమి. ఇందులో భాగస్వాములెవరంటే.. వందలాది కోట్లను అక్రమంగా సంపాదించిన వైసీపీ శాసనసభ్యులు, అభ్యర్థులు, కబ్జాదారులు, రౌడీలు, గనులు, ఇసుక, మద్యాన్ని అడ్డుపెట్టుకుని నగ్నంగా దోచుకున్నవారు, వివిధ ప్రాంతాలకు సామంత రాజులుగా వ్యవహరించిన జగన్ రెడ్డి అస్మదీయులు, దళితులు ఇతరులపై నిత్యం దాడులు చేసి, హత్యలు, అత్యాచారాలు చేసిన పెత్తందారీ ప్రతినిధులు, చట్టాలను తుంగలో తొక్కి జగన్ చెప్పింది వేదంగా ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కొంతమంది అధికారులు. ఇంతమంది అసుర సమానులతో ఎన్నికల బరిలోకి దిగుతున్న జగన్ కూటమి రాక్షస కూటమి కాదా?

నేడు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సమరం ప్రజా కూటమి, రాక్షస కూటమిల మధ్య జరుగుతున్న యుద్ధం. ఇది నవ్యాంధ్రలో జరుగుతున్న నవభారత యుద్ధం. ఈ సమరంలో ధర్మమే గెలవాలని, ప్రజలే విజయం సాధించాలని, కూటమి భారీ గెలుపుతో మే 13న జగనాసుర వధ జరగాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల అభిమతం.

*ధర్మో రక్షతి రక్షితః*

---

## జగన్ భక్త అధికారిపై వేటు

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి సస్పెన్షన్
- వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేసినందుకు ఈసీ చర్యలు



అమరావతి: జగన్ భజనపరులైన అధికారుల్లో మరొకరిపై ఈసీ వేటు వేసింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేశారు. రాష్ట్రంలో గతనెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, ఈసీ తన పని తాను చేసుకుపోతోంది. ఇప్పటికే ఏపీలో పలువురు ఉన్నతాధికారులు ఈసీ ఆగ్రహానికి గురయ్యారు. తాజాగా, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిపై వేటు పడింది. వెంకట్రామిరెడ్డి ఉద్యోగరీత్యా పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. వెంకట్రామిరెడ్డి కొన్ని రోజుల కిందట వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం చేసినట్టు తేలింది. కడప జిల్లా బద్వేలులో ఆర్టీసీ ఉద్యోగులతో సమావేశమై వైసీపీకి అనుకూలంగా ఓటు వేయాలని వెంకట్రామిరెడ్డి ప్రచారం చేశారని టీడీపీ నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఈసీ.. కడపజిల్లా కలెక్టర్‌తో నివేదిక తెప్పించుకుంది. వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు నిర్ధారణ కావడంతో అతడిపై చర్యలు తీసుకోవాలని ఈసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈసీ ఆదేశాలతో వెంకట్రామిరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. హెడ్ క్వార్టర్స్‌దాటి ఎక్కడికీ వెళ్లరాదని స్పష్టం చేసింది.

జగన్‌పై తన భక్తిని వెంకట్రామిరెడ్డి ఎప్పుడూ దాచుకోలేదు. ఉద్యోగుల సంఘం నాయకుడిగా ఉన్నప్పటికీ ఉద్యోగుల ప్రయోజనాలకంటే ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరించేవారు. అధికారపార్టీ నాయకులను మించి ప్రతిపక్ష టీడీపీపై విమర్శలు చేసేవారు. ఉద్యోగులకు జగన్ చేసిందేమీ లేకపోయినా, ఎన్నో ప్రయోజనాలు కల్పించారంటూ భజనచేసేవారు. వెంకట్రామిరెడ్డి వ్యవహార శైలిపై సచివాలయ ఉద్యోగుల్లోనే తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ, ప్రభుత్వ పెద్దలకు భయపడిగుంభనంగా ఉంటున్నారు.



## మరోసారి రాష్ట్రానికి మోదీ
## 4 సభల్లో పాల్గొననున్న ప్రధాని

అమరావతి: ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమి కట్టిన నేపథ్యంలో,ఇప్పటికే ఓసారి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ... త్వరలో మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఎన్డీఏ కూటమి తరఫున ఏపీలో 4బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. అనకాపల్లి, రాజమండ్రి, కడప లేదా రాజంపేట, మరో ప్రాంతంలో నిర్వహించే సభల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ సభల్లో ప్రధాని మోదీతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## ఉమ్మడి విశాఖ జిల్లాపై విషం చిమ్మాడు

◆ వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర ◆ మరో మోసం చేయడానికి జగన్ రెడ్డి బస్సుయాత్ర

◆ అమలుకు నోచుకోని 85 శాతం గత హామీలు ◆ జిల్లాకు ఇచ్చిన 43 హామీల్లో 100% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర నేడు ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో మొదటి రోజు బస్సుయాత్రలో భాగంగా పాయకరావుపేట మీదుగా గోడిచర్ల చేరుకొని రాత్రి బస చేయనున్నారు. శనివారం నాడు మిగిలిన విశాఖ జిల్లాలో పర్యటించనున్నారు.

ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్ధాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ఉమ్మడి ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### స్థానిక హామీల అమలులో 97శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### ఉమ్మడి విశాఖ జిల్లాపై విషం చిమ్మాడు

గత పాదయాత్రలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 43 హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదు. అంటే 100శాతం హామీలు అమలుకు నోచుకో లేదు. ఉమ్మడి విశాఖ జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. ప్రతి నియోజకవర్గంలో కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుచేస్తా
2. నియోజకవర్గం యూనిట్‌గా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేస్తాం.
3. కో-ఆపరేటివ్ రంగంలోని ప్రతి డైరీని తెరిపిస్తాం
4. బ్రాండిక్స్ ఉద్యోగులకు న్యాయం చేస్తాం.
5. నేవల్ బాధితులకు కేంద్రంతో మాట్లాడి న్యాయం చేస్తా.
6. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.
7. నష్టాల్లోని షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకుంటా.. మూతపడిన వాటిని తెరిపిస్తా
8. హస్త కళకారులకు అంకుడు కర్ర డిపో ఏర్పాటు చేయిస్తా.. ఉచిత విద్యుత్ అందిస్తాం.
9. అనకాపల్లి నియోజకవర్గంలోని చెరుకు రైతులను గిట్టుబాటుధర కల్పిస్తాం.
10. చోడవరం షుగర్ ఫ్యాక్టరీకి ఉన్న రూ.100 కోట్ల బకాయిల్ని చెల్లించి రైతుల్ని ఆదుకుంటాం.
11. రాష్ట్రంలోని సహకార రంగంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరిలన్నీ తెరిస్తాను.
12. పోలవరం పూర్తి చేస్తాం... రైవాడ ప్రాజెక్టుకు నీళ్లిస్తాం.
13. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తాం.
14. పరవాడ ఎన్టీపీఎస్ బూడిద వల్ల వచ్చే సమస్యలను తీరుస్తాం, బాధిత గ్రామాలను తరలిస్తాం.
15. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసి నీరందిస్తాం.
16. రాష్ట్రంలో మూతబడ్డ ప్రతి పరిశ్రమనూ తెరిపిస్తాను
17. విశాఖ ఉక్కును కాపాడుతా
18. విశాఖలో శాంతిభద్రతల సమస్య చక్కదిద్దుతా
19. భీమిలి, ఆనందపురం మండలాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తా
20. జగ్గమ్మ రిజర్వాయర్ పూర్తి చేస్తా.
21. పద్మనాభం మండలం పాండ్రంగిలో గోస్తనీపై వంతెన నిర్మిస్తా
22. భీమిలీలో జెట్టీ, మూలకుద్దులో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తా.
23. పరిశ్రమల్లో స్థానికులే ఉద్యోగ అవకాశాలు.
24. అసైన్డ్ భూములకు రక్షణ కల్పిస్తాం.
25. పాయకరావుపేటలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తా.
26. పాయకరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయిస్తా.
27. నక్కపల్లి 30 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తా.
28. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్ట్ తీసుకొస్తా.
29. విశాఖలో ఐటీ,సైన్స్ సిటీలను అభివృద్ధి చేస్తా.
30. డీప్ వాటర్ పోర్ట్ కడతా
31. భీమిలి-కాకినాడ తీరం వెంబడి రోడ్డు నిర్మిస్తా.
32. విశాఖలో కూచిపూడి కళాక్షేత్రం ఏర్పాటు చేస్తా.
33. విశాఖపట్నంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయిస్తా.
34. విశాఖ పోర్ట్ ఆధ్వర్యంలోని స్కూల్‌ను ఆధునీకరిస్తా.
35. విమ్స్‌ను విస్తరిస్తా.. మెరుగైన సదుపాయాలు కల్పిస్తా.
36. కేజీహెచ్ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులను నియమిస్తా.
37. చోడవరం-దేవరాపల్లి-కొత్త వలస-కోటపాడు రోడ్డు వేయిస్తా
38. పెద్దేరు, కళ్యాణపులోవ రిజర్వాయర్లు పూర్తిచేస్తా.
39. అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు నియమిస్తా, పునరుద్ధరిస్తా.
40. కంచరపాలెం-పెందుర్తి-అరిలోవ రోడ్డు విస్తరిస్తా.
41. నర్సీపట్నం పెద్ద బోడేపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌ను కాలేజీగా మారుస్తా
42. నాతవరం మండలంలో సరుగుడు వరకు రింగురోడ్డు వేస్తా.
43. నాతవరం ప్రాథమిక కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా చేస్తా.

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు.

మద్యపానాన్ని నిషేదించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# నేడు చంద్రబాబు, బాలకృష్ణ నామినేషన్

## 23న పిఠాపురంలో పవన్ కళ్యాణ్

## తొలిరోజు 22 మంది టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, ఐదుగురు ఎంపీ అభ్యర్థుల నామినేషన్

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో నామినేషన్ల సందడి మొదలైంది. రెండో రోజైన శుక్రవారం నాడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తరపున ఆయన సతీమణి భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. మధ్యాహ్నం 1.27 నిమిషాలకు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కూడా నేడే నామినేషన్ దాఖలు చేయనున్నారు. హిందూపురంలో ఆయన స్వయంగా నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 23వ తేదీన పిఠాపురంలో నామినేషన్ వేయనున్నారు. ఈరోజే టీడీపీ నేతలైన రాజమండ్రి రూరల్ నుండి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జగ్గంపేట నుండి జ్యోతుల నెహ్రూ, వినుకొండ నుండి జీవీ ఆంజనేయులు, అద్దంకి నుండి గొట్టిపాటి రవికుమార్, కొండెపి నుండి డొలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నామినేషన్ వేయబోతున్నారు. ఇక నామినేషన్ల మొదటిరోజైన గురువారం నాడు టీడీపీకి చెందిన 22 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, ఐదుగురు ఎంపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. బీజేపీ నుండి సుజానా చౌదరి విజయవాడ వెస్ట్ నుండి నామినేషన్ వేశారు.

### మొదటి రోజు నామినేషన్ వేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

| క్రసం. | నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|---|
| 1. | భీమిలి | గంటా శ్రీనివాసరావు |
| 2. | గోపాలపురం | మద్దిపాటి వెంకటరాజు |
| 3. | రాజమండ్రి సిటీ | ఆదిరెడ్డి శ్రీనివాసు |
| 4. | గన్నవరం | యార్లగడ్డ వెంకట్రావు |
| 5. | పామర్రు | వర్ల కుమార్ రాజా |
| 6. | మంగళగిరి | నారా లోకేష్ |
| 7. | నర్సారావుపేట | డాక్టర్ అరవిందబాబు |
| 8. | కోవూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 9. | శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 10. | చంద్రగిరి | పులవర్తివెంటక మణిప్రసాద్ |
| 11. | చిత్తూరు | గురజాల జగన్మోహన్ |
| 12. | నగరి | గాలి భాను ప్రకాశ్ |
| 13. | మదనపల్లె | మహ్మద్ షాజహాన్ భాషా |
| 14. | పీలేరు | నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి |
| 15. | పుంగనూర్ | చల్లా రామచంద్రారెడ్డి |
| 16. | అనంతపురంఅర్బన్ | దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ |
| 17. | సింగనమల | బండారు శ్రావణిశ్రీ |
| 18. | ఉరవకొండ | పయ్యావుల కేశవ్ |
| 19. | పుట్టపర్తి | పల్లె సింధూరరెడ్డి |
| 20. | కొడుమూరు | బొగ్గుల దస్తగిరి |
| 21. | ఎమ్మిగనూర్ | బి.జయనాగేశ్వరరెడ్డి |
| 22. | శ్రీశైలం | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి |

### మొదటి రోజు నామినేషన్ వేసిన టీడీపీ ఎంపీ అభ్యర్థులు

| క్రసం. | నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|---|
| 1. | నర్సారావుపేట | లావు కృష్ణదేవరాయలు |
| 2. | ఒంగోలు | మాగుంట శ్రీనివాసలురెడ్డి |
| 3. | చిత్తూరు | దగ్గుమళ్ల ప్రసాదరావు |
| 4. | కడప | చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి |
| 5. | కర్నూల్ | బస్తిపతి నాగరాజు |

చైతన్యరథం

## టూకీగా..

### టెక్కలి వైసీపీ అభ్యర్థికి ఇంటిపోరు

#### స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి భార్య?

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో అధికార వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. టెక్కలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై ఆయన భార్య దువ్వాడ వాణి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలిసింది. ఈ నెల 22న ఆమె నామినేషన్ వేసేందుకు ముహూర్తం నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంపై ఇప్పటికే ఆమె తనవర్గంతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.

### వైసీపీ మూకల అరాచకం

#### దాడిలో టీడీపీ నేతకు తీవ్రగాయాలు

కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో అధికార వైసీపీ మూకలు అరాచకం సృష్టించాయి. పట్టణంలోని 12వ వార్డులో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ, వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య ఇంటి పక్క నుంచి వెళ్తుండగా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు వాహనాన్ని రోడ్డుకు అడ్డుగా పెట్టారు. దాన్ని పక్కకు తీయాలని కోరగా... టీడీపీ నేత, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేశ్‌బాబుపై విచక్షణా రహితంగా దాడి చేశారు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. వైసీపీ దాడిని ఖండిస్తూ టీడీపీ వర్గీయులు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తమ పార్టీ నేతలపై దాడి చేసిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

### టీడీపీ కార్యకర్తపై వైసీపీ నేతల దాడి

పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీ గూండాలు రెచ్చిపోయారు. టీడీపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వెళ్లిన కార్యకర్తపై దాడి చేశారు. పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి సింధూరరెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి బుక్కపట్నం మండలం పాముదుర్తి వాసి శ్రీనివాసాచారిపై హాజరయ్యారు. ఆ కార్యక్రమానికి వెళ్లాడనే కోపంతో శ్రీనివాసాచారిపై వైసీపీ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దీనిపై పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు.

### పాతపట్నంలో వైసీపీకి భారీ షాక్

#### టీడీపీలో 5 వేల మంది చేరిక

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో వైసీపీ కీలకనేత లోతుగడ్డ తులసీ ప్రసాద్ గురువారం టీడీపలో చేరారు. ఆయనతో పాటు పలువురు ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ జడ్పీటీసీలు టీడీపీలో చేరారు. నాయకులు, కార్యకర్తలు కలిసి సుమారు 5 వేల మంది టీడీపీలో చేరారు.

### ముద్రగడ పెద్ద దరిద్రం

#### సినీనటుడు పృథ్వీ విమర్శలు

కాకినాడ: ముద్రగడ పద్మనాభంపై సినీనటుడు పృథ్వీరాజ్ ఫైర్ అయ్యారు. ఆయన రాష్ట్రానికి పెద్ద దరిద్రం అని విమర్శించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై ముద్రగడ చేస్తున్న చెడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. వైఎస్ రాజశేఖరరెడ్డిపై అభిమానంతో వైసీపీలో చేరానని, అయితే ఆ పార్టీలో పరిస్థితి చూసి బయటకు వచ్చానన్నారు. ప్రతిఫలం ఇలాంటి దుర్మార్గమైన పాలనను ఎప్పుడూ చూడలేదని సీఎం జగన్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు.

# రైతులను దగా చేసిన జగన్

- అప్పుల ఊబిలో రాష్ట్ర రైతులు.. తేల్చిన సర్వేలు
- పెట్టుబడి కూడా రాక, ప్రభుత్వమూ ఆదుకోక దైన్యం
- ఏటా 1000కి పైగా రైతుల ఆత్మహత్యలు
- రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండో స్థానంలో ఏపీ
- తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజం



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి దగా పాలనలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. రైతులను నిట్ట నిలువునా ముంచి ప్రోగ్రెస్ కార్డుల పేరుతో మళ్లీ మోసానికి జగన్ తెరలేపారన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఒక్కో మనిషిపై సగటు అప్పు రూ.75వేలు ఉంటే.. జగన్‌రెడ్డి పాలనలో మాత్రం ప్రతి రైతు కుంటుబంపై రూ. 2లక్షల 54 వేల వరకు అప్పు ఉందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఐదు రబీ కాలాలు, ఐదు కరీఫ్ కాలాల్లో రైతులను జగన్ నిలువునా ముంచడంతో పెట్టిన పెట్టుబడి రాక, ప్రభుత్వం ఆదుకోక రైతులు అప్పులు ఆగాధంలో పడి వ్యవసాయం మానుకునే పరిస్థితి వచ్చిందన్నారు. చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి రైతు కుటుంబాలను జగన్ దిగజార్చాడని మర్రెడ్డి మండిపడ్డారు.

### దేశంలోనే రెండో స్థానం

పదుల సంఖ్యలో కంపెనీలు పెట్టి నకిలీ పత్తి విత్తనాలు అమ్ముకుని రైతులను వైసీపీ నేతలు నట్టేట ముంచారు. ధాన్యం సేకరణ, రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతుల సొమ్ము, ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టి రైతులను నిలువునా ముంచేశారు. దీంతో పెట్టిన పెట్టుబడి రాక, ప్రభుత్వం ఆదుకోక ఏటా 1000కి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానంలో, మొత్తం రైతుల ఆత్మహత్యల్లో దేశంలో మూడో స్థానంలో ఏపీ ఉండటం దారుణం. రైతుల ప్రాణాలు తీసి ప్రోగ్రెస్ కార్డుల పేరుతో రాష్ట్ర ప్రజలను మరోసారి వంచించడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని మర్రెడ్డి ధ్వజమెత్తారు.

### చెప్పిన అబద్ధాలే చెబుతూ..

చెప్పిన అబద్ధాలనే పదే పదే వల్లిస్తూ.. బాబాయి హత్య, కోడి కత్తి డ్రామా, గులకరాయి నాటకం మాదిరే ప్రోగ్రెస్ కార్డులంటూ రైతులను మరోసారి నయవంచన చేసేందుకు జగన్ యత్నిస్తున్నాడని మర్రెడ్డి అన్నారు. ఉత్తరాంధ్రాలో జీడి రైతులను ముంచి..చెరకు రైతులను ఏడిపించి, కోనసీమలో కొబ్బరి రైతులకు కన్నీళ్లు తెప్పించి, రాయలసీమలో మామిడి రైతులను పెద్దిరెడ్డి బ్యాచ్ దోచుకుంటూ ఉంటే చూస్తూ ఉండి.. కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మిరపరైతులు చీడపీడలతో నష్టపోయి విలపిస్తున్నా పట్టించుకోకుండా.. కనీసం చీడ పీడల నివారణకు ఒక్క పరిశోధన కేంద్రం కూడా ఏర్పాటు చేయకుండా అబద్ధాలు, మోసాలతో ఐదేండ్లు ప్రజలను మభ్య పెట్టి.. మళ్లీ ఓట్లను దండుకునేందుకు ప్రోగ్రెస్ కార్డుల పేరుతో కొత్త నాటకానికి తెరలేపాడనికి జగన్‌కు కొంచమైనా సిగ్గుండాలని మర్రెడ్డి అన్నారు.

### దోచుకున్న వైసీపీ నేతలు

వైసీపీ నాయకులు దళారులుగా మారి మిల్లర్లను లోబరుచుకుని, ప్రభుత్వ అధికారులను బెదిరించి సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ ఆశీస్సులతో ధాన్యం సేకరణలో 20శాతం మేర ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టిన ఘనులు ఈ జె గ్యాంగ్ అన్నారు. ఆ విషయాన్ని వైసీపీ ఎంపీ, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోసే స్వయంగా వెల్లడించారన్నారు. రైతు భరోసా కేంద్రాలలలో ప్రతి కింటాకు నాలుగు నుండి ఏడు కిలోలు బొక్కుతూ.. క్వింటాకు రూ. 700 తగ్గించి ఇచ్చి రైతుల దగ్గర పెద్ద ఎత్తున దండుకున్నారని మర్రెడ్డి విమర్శించారు.

### హామీలకు తూట్లు

రాష్ట్రంలో జగన్ రివర్స్ పాలన నడుస్తోంది. ఒక్క హామీ అమలు చేయకుండా 95శాతం హామీలు అమలు చేశామని జగన్ తాబేదారులు ఊదరగొడుతున్నారు. వారం రోజుల్లో చేస్తామన్న సీపీఎస్ రద్దు ఏమైంది. సంవత్సరానికి రెండులక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి, అధికారం చేపట్టాక కనీసం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా యువతను మోసం చేశారు. పరిశ్రమల వెల్లువ అన్న మాటను రివర్స్ చేస్తూ... ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రంలోకి తీసుకురాకపోగా, ఉన్న పరిశ్రమలను తరిమికొట్టారు. మద్యపాన నిషేధం తరువాతే ఓటు అడిగేందుకు వస్తానన్న జగన్.. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రాబోయే 30 సంవత్సరాల్లో కూడా మద్య నిషేదానికి వీలు లేకుండా చేసిన దుర్మార్గుడు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న ధరల స్థిరీకరణ నిధి ఎటు పోయిందో జగన్ చెప్పాలి. రూ.2 వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న ప్రకృతి వైపరీత్యాల నిధి ఏమైంది. చివరి గింజ వరకు సేకరించి రైతులను ఆదుకుంటానన్న జగన్ మాట మీద నిలబడకుండా రైతులను నిలువునా ముంచిన మోసగాడు. గ్రామాల్లో ఒక్క రోడ్డు వేయలేదు. పోర్టులను విజయసాయిరెడ్డి, ఆదానీలకు కట్టబెట్టి దోచుకున్నాడు. 17 మెడికల్ కాలేజీలు పెడతానని ఐదేండ్లలో 5 మాత్రమే ఏర్పాటుచేసి, మిగిలిన 12 మెడికల్ కాలేజీలకు కొర్రీ పెట్టిన చేతగాని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. గడిచిన ఐదేళ్లు ల్యాండ్, శాండ్, వైన్, మైన్ దోపిడీగానే జగన్ పాలన సాగింది. జగన్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని మర్రెడ్డి అన్నారు.

### చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి

చంద్రబాబు హయాంలోనే లక్షల కోట్ల పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. ఐటీ రంగంతో పాటు బీఓటీ పద్ధతిలో షిప్పింగ్ హార్బర్‌ను తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే. షిప్పింగ్ హార్బర్ అభివృద్ధి చేయడమే కాకుండా... రాష్ట్రంలో 25వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించారు. 3 వేల కిలోమీటర్ల బీటీ రోడ్లు, పంత రోడ్లు, పొలాలకు వెళ్లే రోడ్లు అభివృద్ధి చేశారు. జగన్ పాలనలో ఒక్క రోడ్డు వేసిన దాఖలాలు లేవని మర్రెడ్డి విమర్శించారు.

### దమ్ముంటే చర్చకు సిద్ధమా జగన్ ?

ఏ ప్రోగ్రెస్ కార్డు చర్చకు తీసుకు వస్తావు? జే బ్రాండ్ లిక్కర్ మీద అయితే పూర్తి హక్కులు జగన్ రెడ్డివే. మహిళలు,ఉద్యోగస్తులు, యువత.. ప్రజలెవరూ కూడా రాష్ట్రానికి జగన్ చేసిన మోసాలను మర్చిపోరు. ఏ అంశంపై అయినా... నువ్వు తెచ్చిన ఏ ప్రోగ్రెస్‌కార్డు పైన అయినా..ఏ వేదికనుండైనా చర్చించేందుకు టీడీపీ రైతు విభాగం సిద్ధంగా ఉంది. జగన్ అయినా, ఆయన తొత్తు సజ్జల వచ్చినా చర్చించడానికి సిద్ధమే. జనాలను మోసగించడానికి వైసీపీ తీసుకు వచ్చిన ప్రోగ్రెస్ కార్డులపై దమ్ముంటే చర్చకు రావాలని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు.

## చంద్రబాబుకు వస్తున్న జనాదరణతో వైసీపీకి జ్వరం

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ
- ఎన్డీఏ కూటమి విజయం ఖాయమని ధీమా



అమరావతి: చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి మంత్రులకు, వైసీపీ నేతలకు చలి జ్వరం వస్తోందని,చంద్రబాబుని విమర్శించే స్థాయి మంత్రి జోగి రమేష్‌కు లేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పొత్తుల గురించి జోగికి ఎందుకని ప్రశ్నిం చారు. ఎన్నికల తర్వాత వైసీపీ అడ్రస్ గల్లంతవు తుందని జోస్యం చెప్పారు. జగన్ పాలంలో ఆంధ్ర ప్రదేశ్‌కు చేసింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నిక ల్లో కూటమి విజయం ఖాయమన్నారు. ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఎలా ఉంటుందో చంద్రబాబు చేసి చూపిస్తారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్ర ప్రజలం తా వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలికేందు కు సిద్ధంగా ఉన్నారన్నారు. తాజాగా గులకరాయి డ్రామాలో బీసీ వర్గాన్ని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. జగన్‌పై రాయి విసిరిన కేసులో నిందితుడు సతీష్‌పై హత్యాయత్నం కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. గతంలో కోడి కత్తి డ్రామాలో ఎస్సీ యువకుడిని బలి చేసినట్లుగానే, నేడు గులక రాయి డ్రామాలో బీసీ యువకులను బలి చేసేందు కు ప్రయత్నిస్తున్నారన్నారు. వైసీపీ ఆటలు ఇక సాగవని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, ఎప్పుడు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందామా అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. తెలుగు దేశం కూటమి విజయం ఖాయమైపోయిందని రమేష్ ధీమా వ్యక్తం చేశారు.

#### వైఎస్ జగన్ ఆస్తుల కేసు

## సీబీఐ కోర్టులో మరోసారి విచారణ వాయిదా

హైదరాబాద్: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అక్రమ ఆస్తుల కేసుల విచారణ సుదీర్ఘకాలంగా జరుగుతుండడం తెలిసిందే. జగన్, ఇతర నిందితుల డిశ్చార్జి పిటిషన్లపై గురువారం నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై విచారణను సీబీఐ న్యాయస్థానం ఈ నెల 30కి వాయిదా వేసింది.

మరోవైపు, జగన్ ఆస్తుల కేసులో ట్రయల్ నత్తనడకన నడుస్తుండడంపై సుప్రీంకోర్టు ఇప్పటికే సీబీఐని ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం చేయరాదని, సీఎం అన్న కారణంగానే విచారణ ఆలస్యమవుతోందన్న వాదనకు ఏం జవాబు చెబుతారని సీబీఐని నిలదీసింది. సీఎం అయితే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉంటుందా? అని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల విచారణలో ప్రశ్నించింది.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### 'పైసా'చిక జగన్!

బీదాబిక్కీ జనాన్ని పీల్చి పిప్పిచేసి.. 'పైసా'చిక ఆనందం పొందడంలో జగన్‌ను మించిన వాళ్లు లేరు. అలా అతను పొందిన ఆనందం విలువ -అక్షరాలా లక్షా యాభైవేల కోట్లు! ఇదంతా -గత ఎన్నికలకు ముందిచ్చిన మందు వాగ్దానాలను తుంగలోతొక్కి సంపాదించినదే! గద్దెనెక్కగానే 'మద్యా'నికి రుచి మరిగిన 'విషా'ల హృదయుడు జగన్. వైసీపీ ఏలుబడి తొలి ఆర్థిక ఏడాదిలో సాగించిన మద్యం అమ్మకాలు రూ.21వేల కోట్లు. జగన్ దిగిపోతున్న చివరి ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల మొత్తం రూ.30వేల కోట్లు. అంటే, జగన్ జమానాలో -తొలి, చివరి ఏడాదుల మధ్య పెంచిన మద్యం విక్రయాలు ఎకాఎకీ 40శాతం పైమాట. అంటే -ఐదేళ్లలో సుమారుగా అదనంగా పెరిగిన మద్యం విక్రయాల మొత్తం 9వేల కోట్లు. జగన్ ప్రచారం చేసుకుంటున్నట్టు -బటన్‌నొక్కి బీదాబిక్కీకి అందించిన సంక్షేమం 2.5 లక్షల కోట్లయితే.. గొంతులో గరాటు పెట్టి గరళాన్ని గుమ్మరించి.. గంజికి గతిలేని బీదా బిక్కీ నుంచి గుంజింది రూ.1.25 లక్షల కోట్లు! గత ఎన్నికలకు ముందు మద్య నిషేధంపై వాగ్దానలు గుప్పించిన 'నిషా'మాన్యుడు -గద్దెనెక్కిన మరుక్షణం ఇచ్చిన మాటలన్నీ 'పైసా'చిక మత్తులో మర్చిపోయాడు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేశానంటూ అబద్ధాలు వల్లెవేస్తున్న జగన్ -మద్యంమీద గుప్పించిన హామీలను మత్తుతో మూసేశాడు. విపక్ష నేతగా ఉన్న సమయంలో -మద్యం ఆదాయం మీద ప్రభుత్వాన్ని నడపాల్సిన దౌర్భాగ్య స్థితిలో తెదేపా ప్రభుత్వం ఉందంటూ జగన్ తన నటకౌశలాన్నే ప్రదర్శించాడు. తనకే కనుక అధికారమిస్తే -పేదల కాపురాల్లో చిచ్చు పెడుతున్న మద్యం రాక్షసిని మూడు దశల్లో నిషేధిస్తానన్నాడు. మద్యాన్ని ఫైవ్‌స్టార్ హోటళ్లకు పరిమితం చేసిన తరువాతగానీ ఓటడగనన్నాడు. మద్యం అంగళ్లను తగ్గిస్తానన్నాడు. బెల్టుషాపుల బూజు దులుపుతానన్నాడు. సామాన్యుడికి అందుబాటులో లేనంతగా మద్యం ధరలు పెంచేసి -తాగుడు వ్యసనానికే దూరం చేసేస్తానంటూ పలికిన ఉత్తరకుమార ప్రగల్భాలు తక్కువేం కాదు. ఇన్ని చెప్పిన జగన్ -మద్యాన్నే ఏరులై పారించాడు. నల్లధన ప్రవాహాన్ని జోడించాడు. తయారీ-సరఫరా; అమ్మకం -ఆదాయం.. అన్నీ వైపాపుల పరం చేశాడు. బార్ల సంఖ్య పెచాడు. వాక్ ఇన్ స్టోర్లు తెరిచాడు. అంతేకాదు, ఐదేళ్ల ఏలుబడిలో లక్షల మందితో తాగించాడు. వేల కుటుంబాలను వీధిపాల్జేశాడు? అక్క చెల్లెమ్మల తాళిబొట్లు తెంచాడు? రాష్ట్రాన్ని అనారోగ్యంలో ముంచెత్తాడు. రాష్ట్రం నుంచి రెగ్యులర్ బ్రాండ్లను తరిమేసి.. సొంత డిస్టలరీల నుంచి నాసిరకం ఉత్పత్తి చేసి.. పేదల జీవితాలతో 'మత్తు' క్రీడలాడాడు. ఇన్నింటికిమించి -మాటా, మడమా.. రెండూ తిప్పేశాడు! మద్యం విక్రయాలపై ఏ ప్రభుత్వాన్నైతే దూషించాడో.. ఆ ప్రభుత్వం కంటే 70శాతంమేర మద్యం విక్రయాలు పెంచుకున్నాడు. తెదేపా ఐదేళ్ల పాలనలో రూ.75 వేల కోట్ల విలువైన మద్యం విక్రయాలు సాగిస్తే, వైకాపా హయాంలోని ఐదేళ్ల వ్యవధిలో రూ.1.25 కోట్ల విలువైన మద్యం పారించారు. తాగినోళ్ల కాలేయాలు చెడిపోయి.. పేదల ఇళ్లముందు చావు డప్పులు మోగుతుంటే -ప్యాలెస్‌లో కూర్చుని ముసిముసిగా నవ్వుకున్న 'విషా'సురుడి 'పైసా'చిక ప్రవర్తనకు ఎలాంటి శిక్ష విధించాలి?

కొద్ది రోజుల క్రితమే -బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిపై ఈసీ వేటు వేసింది. జగన్ అడుగులకు మడుగులొత్తే వాసుదేవరెడ్డిని -ఏరికోరి కీలక స్థానంలో కూర్చోబెట్టిందే జగన్. అందుకు కృతజ్ఞతగా మద్యం పాలసీని వైసీపీకి అనుకూలం చేశాడు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని సరుకును -వైకాపాకు దత్తం చేశాడు. నిజానికి -జగన్‌కు ఎంతమేలు చేయాలో అంతా చేసేశాడు. రాష్ట్రానికి ఎంత కీడు చేయాలో అంతకుమించీ చేసేసిన ఘనాపాటి. ఇలాంటి అస్మదీయులను పెంచి పోషించటానికి -పేదల ప్రాణాలను ఫణం పెట్టడానికి ఏమాత్రం సంకోచించని వాడే జగన్. పేదలే తన ప్రాణమని, పేదలే తన సైన్యమని పేదల్లో పేదవాడిగా బతుకుతానంటూ... ఎన్నికల సభల్లో నిఖార్సయిన అబద్దాలను వల్లెవేస్తున్న జగన్ -తన 'పైశా'చిక వ్యాపారం కోసం ఐదేళ్లలో పేదోడి బతుకులను ఉక్కుపాదంతో తొక్కేశాడని చెప్పడానికి ఏమాత్రం సందేహించకర్లేదు!

మద్యం వినియోగానికి ప్రజలను దూరం చేస్తూ.. సాధ్యమైనంత వేగంగా నిషేధంలాటి పరిస్థితి వచ్చేలా చూడటం ప్రజా ప్రభుత్వాల ప్రధాన విధి అని భారత రాజ్యాంగం చెబుతోంది. అందుకు భిన్నంగా -మద్యంపైనే రాజ్యాంగ విరుద్ధంగా రూ.38వేల కోట్ల రుణాల్ని రాబట్టి వాడేసుకున్న మహానుభావుడే జగన్. రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ ఆర్థిక బలిమి కోసం, అది వడ్డీలు, రుణాలు కట్టడం కోసం అభాగ్య జనం ఎల్లపుడూ తాగి తాగి చావాలన్న గొప్ప సంకల్పం వైసీపీ సర్కారుది. సంపద సృష్టించి సంక్షేమం అమలు చేద్దామన్న విపక్షాల మాటంటే జగన్‌కు చాలా వెటకారం. శవాలు, జీవచ్ఛవాలతో వ్యాపారం చేసి.. వాళ్లను చంపి మనం బతకాలన్న రాక్షస నీతిపై జగన్‌కు మమకారం. ఇలాంటి 'పైసా'చిక సైకోల ఆటలు ఎప్పుడూ సాగవు. ఏదోకచోట ప్రజలు బుద్ధి చెప్పకపోరు!

## మాటకు మాట



**సీఎం జగన్‌పై దాడి పక్కా ప్రణాళికతో చేసిందే: సజ్జల రామకృష్ణారెడ్డి**



కామన్‌మేన్: అదేకదయ్యా బాబూ మేమూ చెప్పేది. ఓటమి భయంతో సానుభూతి కోసం వైసీపీ పక్కా ప్రణాళికతో చేసిన డ్రామా.

**స.రా.కృరె: ఎన్నారైలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పార్టీ కోసం పని చెయ్యడం సంతోషం**

కామన్‌మేన్: మునుగుతారో.. ముంచుతారో. జాగ్రత్త!!

**స.రా.కృరె: మన రాష్ట్రంలో మళ్లీ సీఎం జగన్ పాలన రావాలని కోరుకుంటున్నారు.**

కామన్‌మేన్: పక్క రాష్ట్రాలు, పక్క దేశాలు.. అసలు ప్రపంచమే జగన్‌వైపు చూస్తోంది.. ఎప్పుడు పోతాడా అని!

**స.రా.కృరె: ఈ ఘటన వెనుకనున్నవారు బయటకు రావాలి.**

కామన్‌మేన్: నువ్వొచ్చావుగా.. ఒక్కొక్కరూ వస్తారులే..

**స.రా.కృరె: ఇది ఆకతాయిల చర్య కాదు.**

కామన్‌మేన్: కరెక్ట్. నీలాంటి క్రిమినల్స్ ఆకతాయిలెందుకు అవుతారు?

**స.రా.కృరె: చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు అర్థరహితం**

కామన్‌మేన్: మే 13 తరువాత ఇదే విషయాన్ని రిపీట్ చెయ్. అప్పుడు వింటాం తీరిగ్గా కూర్చుని.

# దార్శనిక ప్రజానేత!



రేపు చంద్రబాబు జన్మదినం సందర్భంగా..

**మన్నవ సుబ్బారావు**

సంక్షోభాల నుంచి అవకాశాలు వెతకడం, ఎలాంటి కష్టాన్నైనా ఇష్టంగా మలచుకోవడం చంద్రబాబు నైజం. రాజకీయాలు ప్రజా శ్రేయస్సు కోసమే తప్ప అందులో స్వార్థ ప్రయోజనాలు కనిపించవు. సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితగతులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ పరిస్థితులకు అనుగుణంగా తాను మారుతూ, ప్రజలను మారుస్తూ.. 74 వసంతాలు పూర్తిచేసుకున్నారు. శ్రమైక జీవనానికి చంద్రబాబే సౌందర్యం. రేపు చేయాల్సిన పనిని ఈరోజే పూర్తి చేయాలనుకునే నిరంతర శ్రామికుడు, రాజకీయరంగంలో అరుదైన లక్షణాలు కలిగిన వ్యక్తిగా చంద్రబాబును మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి కొనియాడారు. అభ్యుదయ సమాజం కోసం ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచ రూపురేఖల్ని మార్చగలిగిన కొద్దిమంది వ్యక్తుల్ని వరల్డ్ ఎకానమీ ఫోరం గుర్తించింది. వరల్డ్ డ్రీమ్ కేబినెట్‌కు 14మందిని ఎంపిక చేసింది. అందులో చంద్రబాబునాయుడుకు స్థానం లభించడం తెలుగువారికి దక్కిన అరుదైన గౌరవం. భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు.

రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల గురించి ఆలోచిస్తారనే సూక్తి ఉంది. అలాంటి రాజనీతిజ్ఞత చంద్రబాబులో కనిపిస్తుంది. కఠోర శ్రమ, క్రమశిక్షణ, విలువలతో కూడిన నియమబద్ధమైన జీవనశైలి ఆయనది. సరికొత్త విధానాలతో నవ్య చరిత్రకు నాందిపలికి దేశ రాజకీయాలలో గుర్తింపు పొందారు. తెలుగువారి అస్తిత్వాన్ని, ఉనికిని ప్రపంచవ్యాపితం చేసిన మహానాయకుల్లో ఒకరు ఎన్టీఆర్, మరొకరు చంద్రబాబు ముందువరుసలో నిలుస్తారు. ప్రపంచ రాజకీయ యవనికపై స్పష్టమైన ప్రణాళిక, దార్శనికత కలిగిన అతికొద్దిమంది నాయకుల్లో చంద్రబాబునాయుడు ఒకరు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో జయాప జయాలు.. మరెన్నో ఆటుపోట్లు చవిచూశారు. అయినా చెక్కు చెదరని గుండె నిబ్బరం, మనోధైర్యం, నిరాశచెందని తత్వం, అలసట ఎరుగని ధీరత్వం ఆయనది.

తీవ్రమైన ఎండలను సైతం వెన్నెల్లా భావిస్తూ 74 ఏళ్ల వయసులో రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నిత్యకృషీవలుడు చంద్రబాబు. తుఫాన్లు, భూకంపాలు, విపత్తులు అవి ఏవైనా, ఎక్కడ జరిగినా తానే ముందుంటారు. ఐదుపదులు దాటని నాయకులు ప్యాలెస్‌నుంచి బయటకు రాకుండానే ఇంట్లోనే సెట్టింగులతో పండుగలు, పబ్బాలు, ప్రారంభోత్సవాలు అన్నీ పూర్తిచేస్తున్నారు. ఎవరు ముసలి వారు.. ఎవరు యువకులు? వలిగాలులు భరించలేని వారు, కనీసం వంగి కొబ్బరికాయ కూడా కొట్టలేని వారు, పది అడుగులు నడవలేని వారు, ఎండవేడిమికి తట్టుకోలేని వారు.. కొంతమంది కుర్రవాళ్లు పుట్టుకతో వృద్ధులు, పేర్లకి వుకార్లకి నిబద్ధులు. నేటి నిజం చూడలేని కీటక సన్యాసులు. నూతిలోని కప్పలు అంటూ శ్రీశ్రీ చెప్పిన మాటలు అక్షరాల ముఖ్యమంత్రికి వర్తిస్తాయి. కొంతమంది యువకులు ముందుయుగం దూతలు. భావన నవజీవన బృందావన నిర్మాతలు. బానిస పంథాలను తలవంచి అనుకరించరు. పోనీయని అన్యాయపు పోకడలను సహించరు. ఇవి చంద్రబాబులో కనిపిస్తాయి. తన తండ్రి వయసున్న చంద్రబాబును పదేపదే ముసలివాడు అని ఎద్దేవా చేస్తున్న వారికి ఇంతకంటే ఏం సమాధానం కావాలి. భిన్నమైన పాలన అందిస్తూ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు చంద్రబాబు. నవ్యాంధ్రను అభివృద్ధి చేయడంలో తనకు ఎదురైన అనేక సవాళు.. సమస్యలు అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను శిథిలంనుంచి శిఖరం వైపు నడిపించారు. అధికార మార్పిడి జరగకుండా ఉంటే అభివృద్ధి ఫలాలు ప్రజలకు దక్కేవి.

చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో 1950, ఏప్రిల్ 20న ఆయన జన్మించారు. క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల తన జీవన మంత్రంగా పాటించారు. చంద్రబాబు చిన్న వయస్సులోనే మంత్రిగా భాధ్యతలు చేపట్టి నూతన కార్యక్రమాలకు నాంది పలికారు. 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన తదితర కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లోనే ఉన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజలతోనే.. ప్రజల్లోనే ఉంటారనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు వ్యవహరించి దేశ ప్రధానులను, రాష్ట్రపతులను చేయడంలో కీలక భూమిక పోషించారు. అధునిక సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ను ఆధునీకరించి గ్లోబల్ ఎకానమీకి అనుసంధానం చేసిన ప్రధాన చోదకుడిగా చంద్రబాబును న్యూయార్క్ టైమ్స్ అభివర్ణించింది. ఐటీరంగాన్ని ఉమ్మడి రాష్ట్రానికి తీసుకువచ్చి హైటెక్ సిటీ నిర్మించి, సైబరాబాద్ నగర నిర్మాణానికి రూపకల్పన చేశారు. సాంకేతిక విద్యారంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఎందరో రైతు బిడ్డలను మట్టిలో మాణిక్యాలుగా మార్చాయి. మారుమూల గ్రామాలకు కూడా ఐటీ రంగాన్ని పరిచయం చేశారు. అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజల పక్షాన నిలిచారు. నవ్యాంధ్ర అభివృద్ధికి బాటలు పడతాయని 2014 ఎన్నికలలో చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టారు. ఒకవైపు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజధాని లేదు, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నప్పటికీ మొక్కవోని దీక్షతో బస్సులో నుంచే పాలన సాగించారు. భూసమీకరణ ద్వారా 33 వేల ఎకరాలు సేకరించి రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషిచేశారు. పోలవరాన్ని 72 శాతం నిర్మించారు. పట్టిసీమ ద్వారా వేలకోట్ల విలువైన పంటలను కాపాడారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా ఉపశమనం, పరిశ్రమల స్థాపన ఫైబర్‌గ్రిడ్, అన్న క్యాంటీన్లువంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.

సిద్ధాంతపరంగా తెలుగుదేశం పార్టీకి ఎన్టీఆర్ బీజాలు వేస్తే, చంద్రబాబు దానిని మహావృక్షంగా పెంచారు. దాని నీడన ముఖ్యమంత్రులు, మంత్రులు, వివిధ హోదాల్లో ఉన్న అనేకమంది సేదతీర్చుకున్నారు. సమస్యలు లేకుండా విజయం సాధిస్తే అది విక్టరీ. కష్టాలు ఎదుర్కొని విజయం సాధిస్తే అది హిస్టరీ అవుతుంది. అలాంటి చరిత్రలను ఎన్టీఆర్, చంద్రబాబు సృష్టించారు. చంద్రబాబు పాలనలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయవిచారణల పేరుతో ఇబ్బంది పెట్టాలని చూసినా ఏ ఒక్కటీ రుజువు కాలేదు. తిరిగి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై వేధింపులు తీవ్రతరం చేసి అక్రమ కేసుల పరంపర కొనసాగించింది. రాజకీయపరంగా చంద్రబాబును ఎదుర్కోలేక సీఐడీ పేరుతో ఆయనపై అనేక అక్రమ కేసులు నమోదు చేసి 53 రోజుల పాటు నిర్బంధించినప్పటికి ఆయనలో మనోధైర్యం చెక్కు చెదరలేదు. పడిలేచిన కెరటంలా ఉవ్వెత్తున లెగిసి ముందుకు సాగారు. ఆయన జైలులో వున్నప్పటికి ప్రజా శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి కోసమే తపించారు. చంద్రబాబును అరెస్టు చేస్తే ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగువారంతా స్పందించి కన్నీరు పెట్టుకొన్నారు. ఒక రాజకీయ నాయకుడిని అరెస్టు చేస్తే ఈ విధంగా స్పందించిన దాఖలాలు లేవు.

ఏడు పదులు దాటిన వయస్సులోనూ అభివృద్ధి నా కర్తవ్యం, సంస్కరణలు నా మార్గం, సుపరిపాలన నా ధ్యేయం అంటూ నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నారు. సమైక్య రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు పరిపాలించి, నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రానికి పదేళ్లు, నవ్యాంధ్రకు ఐదేళ్లు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసి చరిత్ర సృష్టించారు. అన్ని రికార్డులు ఆయన సొంతం. నవ్యాంధ్ర ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఆందోళనలు, ఉద్యమాలు, హింసాత్మక సంఘటనలు, అక్రమ కేసులు, అరెస్టులు, అణచివేతలు, ధర్నాలు, సమ్మెలు లేవు. వాతలు, కోతలు, ఆర్థిక ఇబ్బందులు అంతకంటే లేవు. కాంట్రాక్టర్లకు బిల్లులు, ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందేవి. సంపద సృష్టించడం చేతగాక వైసీపీ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టింది. అధికార పక్షం ప్రతిపక్షాలపై అనేక రూపాల్లో దాడులు చేస్తున్నారు. వీటిని తట్టుకుంటూ చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తన వయసును, ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ నిత్యం యుద్ధం చేస్తున్నారు. మండుటెండలను లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం, అవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు తెలియజేస్తున్నాయి. ప్రజలకు, పాలకపక్షానికి జరుగుతున్న యుద్ధంలో ప్రజలు నెగ్గితేనే అధికార మార్పిడి జరుగుతుంది. 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ■

చైతన్యరథం

# నాడు ఐటీలో మేటి మన ఏపీ.. నేడు దిగజారిన ఐటీ..

## లోకేష్ చొరవతో కంపెనీలు కళకళ... గుడ్డు మంత్రి అతితో విలవిల

యువతే రాష్ట్రానికి భవిత... అటువంటి యువతని నిరుద్యోగ సంక్షోభం చుట్టుముట్టింది. ఫలితంగా చదువుకున్న విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. పలువిభాగాల్లో ఖాళీగా వున్నఉద్యోగాల భర్తీకి జగన్ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టలేదు సరి కదా... ప్రైవేటు సెక్టార్‌పై సైతం దృష్టి సారించలేదు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోవడంతో పాటు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను తరిమేయడంతో యువతకు ఉపాధి కరువైంది. నాడు లోకేష్ చొరవతో ఐటీలో ఏపీ మేటిగా నిలిస్తే... నేడు గుడ్డు మంత్రి అతితో ఐటీ పరిశ్రమ విలవిలాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు ఐటీ పరిశ్రమ అనేక తీవ్ర సంక్షోభాలను ఎదుర్కొంటుంది. ఈ సమయంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో ఏపీలో ఐటీ పరిశ్రమ పూర్తిగా పడకేసింది. రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావాల్సిన పాలకులు రాజకీయ ప్రయోజనాలపై దృష్టిసారించడంతో రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుంది.

అసత్యాలతో, అభూతకల్పనలతో ప్రజానీకాన్ని జగన్మోహన్‌రెడ్డి ఏ మారుస్తున్నారు. దృఢమైన కార్యాచరణతో ఐటీ రంగం అభివృద్ధికి గత తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. నాడు ఐటీ మంత్రిగా నారా లోకేష్ చేసిన కృషి నవ్యాంధ్రలో అద్భుత ఫలితాలను సాధించింది. ఐటీ రంగాన్ని విస్తృతపరిచి యువతకి పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధికి పునాదులు వేశారు. ఐటీ రంగం అభివృద్ధికి తండ్రికి మించిన తనయుడిగా లోకేష్ ఆనాడు పనిచేశారు. రాష్ట్ర విభజన కారణంగా ఐటీ పరిశ్రమ మొత్తం హైదరాబాద్‌లో ఉండిపోయింది. దీంతో కొత్త రాష్ట్రంలో జీరో నుండి ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేయాల్సివచ్చింది. ఐటీకి ఉన్న ప్రాధాన్యతని, అవసరాన్ని గుర్తించిన అప్పటి సిఎం చంద్రబాబునాయుడు విద్యావంతుడు, ఐటీ రంగంపై అవగాహన ఉన్న లోకేష్‌కు ఐటీశాఖను కేటాయించారు. తనకి అప్పగించిన బాధ్యతను ఏమాత్రం విస్మరించకుండా రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఏపీలో ఐటీ అంకుర సంస్థల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఆయన... కాలికి బలపంకట్టుకొని వివిధ దేశాల్లో పర్యటించి ఐటీ పరిశ్రమలు రాష్ట్రానికి రప్పించేందుకు నిరంతరం కృషి చేశారు. అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరిపి వారికి రాష్ట్రం ప్రభుత్వం కల్పించే రాయితీలు, సౌకర్యాల గురించి విపులంగా వివరించి పెట్టుబడులను ఆకర్షించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు అంతర్జాతీయ ఐటీ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరాయి. లోకేష్ కృషి ఫలితంగా 2018లో ఐటీ స్టార్టప్స్ ర్యాంకింగ్స్‌లో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచింది.



గల్ఫ్ టీడీపీ కౌన్సిల్ అధ్యక్షుడు
రావి రాధాకృష్ణ

ఐటీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు స్టార్టప్ కంపెనీల నుంచి, ఫార్చ్యూన్ 500 కంపెనీల వరకు రాష్ట్రానికి ఆహ్వానించేందుకు ప్రత్యేక పాలసీలు ప్రకటించారు లోకేష్.. దీంతో ఐటీ, ఎలక్ట్రానిక్ కంపెనీలు రాష్ట్రానికి పరుగులు పెట్టాయి. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2016-2020, సైబర్ సెక్యూరిటీ పాలసీ 2017, టెక్నాలజీ పార్క్ పాలసీ 2017-2020, గ్లోబల్ ఇన్‌హౌస్ సెంటర్ పాలసీ 2017-2020 వంటి పాలసీల ద్వారా ఐటీ పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహించారు. 21రోజుల్లోనే ఐటీ సంస్థల స్థాపనకు అనుమతులు మంజూరు చేశారు. విజయవాడలో హెచ్‌సిఎల్ కంపెనీ, పై డేటా సెంటర్ ఏర్పాటు అయింది. ఐటీ కంపెనీలతో కళకళాడిన మేధాటవర్... ఏపి ఎన్ఆర్‌టీ సహకారంతో మంగళగిరి, విజయవాడ, గుంటూరు, విశాఖలో 93 కంపెనీలు ఏర్పాటు అయ్యాయి. విశాఖపట్టణాన్ని బ్లాక్‌చైన్ టెక్నాలజీకి సెంటర్‌గా మార్చారు. విశాఖలో ఫ్రాంక్లిన్‌టెంపుల్టన్, కాండ్యూమెంట్, ఏఎన్ఎస్ఆర్, గూగుల్ ఎక్స్, హై డేటా సెంటర్ లాంటి పెద్ద కంపెనీలు రాష్ట్రానికి రప్పించారు. విశాఖలో ఖాళీగా ఉన్న హిల్-1, హిల్-2 నేడు ఐటీ కంపెనీలతో నిండిపోయాయి అంటే అందుకు ఆనాడు లోకేష్ చూపించిన చొరవే కారణం. మిలియన్ టవర్స్ నిర్మాణం సైతం వేగంగా చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్క ఐటీ రంగంలోనే 36,583 మందికి ఉద్యోగాలు కల్పించడంతో పాటు మరో 40 వేల ఉద్యోగాల కల్పనకు పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 2019 చివరి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నాడు లోకేష్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికి సాధారణ ఐటి కంపెనీలు గాకుండా ఫిన్‌టెక్, బిగ్ డేటా, అనలటిక్స్, ఇంటర్నేట్ ఆఫ్ దిగ్స్, ఇఒటి, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి సేవలు అందిస్తున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. విశాఖలో ఫిన్‌టెక్ వ్యాలీని ఏర్పాటు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఫిన్‌టెక్ రంగంలో పెట్టుబడులు పెట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల కారణంగా పలు ఫిన్‌టెక్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఐటీ పరిశ్రమను పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేసింది. ఫలితంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎటు చూసినా ప్రతికూల సంకేతాలే తప్ప సానుకూల పరిస్థితిలు కనపడటంలేదు. రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే ఐటీ రంగాన్ని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో ఏపీ ఆర్థిక చక్రబంధంలో చిక్కుకుంది.

## నామినేషన్ దాఖలు చేసిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి చైతన్యరథం: ఉమ్మడి పార్టీల శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. శ్రీరామ్ నగర్ కాలనీ నుంచి నాలుగు మాడ వీధుల గుండా ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ఆర్డిఓ కార్యాలయం వద్దకు చేరుకొని ఉమ్మడి పార్టీల నాయకులు నలుగురితో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వద్ద నామినేషన్, దాఖలు చేశారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు మంచి రోజు కావడంతో తను నామినేషన్ దాఖలు చేశానని, ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో రాష్ట్రం సంక్షోభంలో ఉందని, అదేవిధంగా నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని గత తెలుగుదేశం ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. ఈ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎక్కడ కనీసం ఒక రోడ్డు వేసిన దాఖలాలు లేవని, శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, తనకు నియోజకవర్గంలోని ప్రజలు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు, ఇక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడుని ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అరాచకాలతో ప్రజలు విసిగి వేసారిపోయి ఉన్నారని ,తెలుగుదేశం పార్టీ కి గెలుపు చేకూర్చేందుకు రాష్ట్రంలోని ప్రజలందరూ సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు .శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఉమ్మడి పార్టీ నాయకులంతా కృషిచేసి బొజ్జల సుధీర్ రెడ్డికి అఖండ మెజార్టీ చేకూరుస్తామని తెలియజేశారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### గుంటూరులో పెడల్ ఫర్ ప్రోగ్రెస్ సైకిల్ యాత్ర - పాల్గొన్న కూటమి అభ్యర్థి గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తిరిగి అధికారం చేపట్టాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ... ప్రజల్లో చైతన్యకల్పిస్తూ సాగుతున్న పెడల్ ఫర్ ప్రోగ్రెస్ సైకిల్ యాత్రను గురువారం గుంటూరు నగరానికి చేరింది. ఈ క్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో యాత్రను విజయవంతంగా సాగాలని కూటమి అభ్యర్థి గళ్ళా మాధవి ఆకాక్షించారు. తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో చేపిట్టిన ఈ సైకిల్ యాత్రలో ఆమె పాల్గొని జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. మొదటిగా వేళాంగిణి నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మ్మెదలు పెట్టారు. అనంతరం మాధవి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత సమస్యలు తెలుసుకునేందుకే సైకిల్ యాత్ర చేపట్టడం



జరిగిందని, యువత చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. ఐదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువకులు రోడ్లపై తిరుగుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తిరిగి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్లీ వస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుంది

### చంద్రబాబు మాత్రమే ఈ రాష్ట్రాన్ని కాపాడగలరు - రామగిరి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పరిటాల సునీత, పార్థసారథి

రాప్తాడు (చైతన్యరథం): జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలో గురువారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంతిమర్రి పంచాయతీలోని పెనుబోలు, కలికివాండ్లపల్లి, గంతిమర్రి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం సాగింది. ఈ ప్రచారంలో పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి కూడా



పాల్గొన్నారు. గ్రామాల్లో వారికి అనూహ్య స్పందన కనిపించింది. ఎక్కడికక్కడ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సునీత గ్రామాల్లో టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. వైసీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో మీరు తీసుకునునే నిర్ణయం మీదనే మీ గ్రామాభివృద్ధి అలాగే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించి.. అన్ని గ్రామాల్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. గతంలో ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడం వలనే గ్రామాల్లో ఈ రోజు సాగు, తాగునీటి కష్టాలు చూస్తున్నారన్నారు. అదే 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. వేసవి కాలంలో కూడా పచ్చని పంటలు మీరు చూసేవారన్నారు. ఇలాంటి అన్ని అంశాలు గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మరోవైపు పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడం వలన ఎంత నష్టం జరిగిందో అంతా ఆలోచించుకోవాలన్నారు. మరోసారి అలాంటి తప్పుకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. హిందూపురం పార్లమెంట్ లో ఈసారి అత్య.ధిక మెజార్టీతో టీడీపీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తొలిరోజు జోరుగా సాగిన నామినేషన్ల పర్వం

- రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు
- మంగళగిరిలో లోకేష్ తరపున టీడీపీ,జనసేన, బీజేపీ నేతల నామినేషన్
- ఎంపీ అభ్యర్థులుగా పత్రాలు అందజేసిన లావు, మాగుంట, భూపేష్ రెడ్డి, నాగరాజు, దగ్గుమళ్ల
- రాష్ట్రంలో మొదటిగా దాఖలైన నామినేషన్ పయ్యావులదేనన్న ఈసీ

చైతన్యరథం (చైతన్యరథం): ఏపీలో తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా సాగింది. అభ్యర్థులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి నమపత్రాలు దాఖలు చేశారు. కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరాగ నామి నేషన్ల ప్రక్రియ కోలాహలంగా సాగింది. కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్లు వేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి కూటమి అభ్యర్థి నారా లోకేష్ తరపున టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మంగళగిరిలోని సీతారాముల ఆలయం వద్ద నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లారు. వేలమంది ప్రజలు స్వచ్ఛందంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులంతా కలసి లోకేష్ తరపున నామినేషన్ పత్రాలు సమర్పించారు. జై భీమ్ పార్టీ అధ్యక్షుడు జడా శ్రావణ్ కుమార్, బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రమచంద్ర యాదవ్ కూడా మంగళగిరిలోనే నామినేషన్లు వేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తొలిరోజు నామినేషన్లు దాఖలు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సుజనాచౌదరి నామి నేషన్ దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి ఆర్వోకు పత్రాలు సమర్పించారు. నరసరావుపేట లోక్ సభ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు కలక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నామినేషన్ వేశారు. కుమారుడు రాఘవరెడ్డితో కలిసి ఆర్వో కార్యాలయం లో నామపత్రాలు సమర్పించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజ కవర్గం అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా చెదలవాడ అరవింద బాబు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లిన చెదలవాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. కృష్ణా జిల్లా గన్నవరం అసెంబ్లీ నియో జకవర్గ కూటమి అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. పామర్రు కూటమి అభ్యర్థి వర్ల కుమార్‌రాజా ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈనెల 24న మరోసారి నామినేషన్ వేస్తానని ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలుకా కార్యాలయంలో కూటమి అభ్యర్థి వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో కూటమి అభ్యర్థులపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. విశాఖ జిల్లా భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. కార్యకర్తలతో ర్యాలీగా తరలివెళ్లిన గంటా శ్రీనివాసరావు మూడు సెట్ల నామినేషన్ పత్రాలు అధికారులకు అందజేశారు.

మరోవైపు రాయలసీమ జిల్లాల్లో సైతం మొదటి రోజు నామినేషన్ల పర్వం ఉత్సాహంగా సాగింది. ర్యాలీలు నిర్వహిస్తూ కార్యకర్తల జనసందోహం మధ్య అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరుపున ఆయన సతీమణి హేమలత, కుమారుడు విజయ సింహా, కుటుంబ సభ్యులు కలిసి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు.

రాష్ట్రంలో దాఖలైన తొలి నామినేషన్ పయ్యావులదేనని ఈసీ తెలిపింది. కడప లోక్ సభ తెలుగుదేశం అభ్యర్థిగా భూపేష్‌రెడ్డి తొలిసెట్ నామినేషన్ దాఖలు చేశారు. కుటుంబసభ్యుల సమక్షంలో కలెక్టరేట్‌లోని ఆర్వో విజయరామరాజుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈనెల 24న మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తామని భూపేష్‌రెడ్డి తెలిపారు. కర్నూలు ఎంపీ కూటమి అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నాగరాజుతో పాటు ఆయన సతీమణి జయలక్ష్మీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎమ్మిగనూరు కూటమి అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి నామినేషన్ వేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీగా వెళ్లి నామపత్రాలు సమర్పించారు. చిత్తూరు లోక్‌సభకు కూటమి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. చిత్తూరు జిల్లా నగిరి కూటమి అభ్యర్థి గాలి భానుప్రకాష్ స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కొత్తపేటలోని వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగా వెళ్లి పత్రాలు సమర్పించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీరామ్ కాలనీలో శ్రీవిఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ దాఖలు చేసేందుకు భార్య సుధాతో కలిసి తిరుపతి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఉద్రికత్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నాని సతీమణి వాహనాన్ని పోలీసులు కార్యాలయంలోకి అనుమతించకపోవడంతో టీడీపీ నాయకులు నిరసనకు దిగారు. దీంతో కొద్దిసేపటి అనంతరం పులివర్తి సుధా వాహనాన్ని పోలీసులు అనుమతి ఇవ్వడంతో ఎన్నికల అధికారి కార్యాలయానికి ఆమె చేరుకుని నామినేషన్ వేశారు. మొత్తంగా తొలిరోజు నామినేషన్లు పరిమితంగానే నమోదైయ్యాయి.


రాజమండ్రిలో కూటమి నేతలతో కలిసి నామినేషన్ వేస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్


నరసరావుపేటలో నామినేషన్ దాఖలు చేస్తున్న చదలవాడ


పుట్టపర్తిలో పల్లె సింధూరరెడ్డి నామినేషన్... పాల్గొన్న మాజీ మంత్రి పల్లె


గన్నవరంలో కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ వేస్తున్న యార్లగడ్డ


ఉరవకొండలో పయ్యావుల కేశవ్ తరుపున కుటుంబ సభ్యుల నామినేషన్


కర్నూలులో లోక్ సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న నాగరాజు


గోపాలపురంలో మద్దిపాటి వెంకటరాజు నామినేషన్


నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న పులవర్తి నాని


పామర్రు వర్ల కుమార్ రాజా నామినేషన్


నరసరావుపేటలో ఎంపీ అభ్యర్థిగా నామేషన్ వేస్తున్న లావు శ్రీకృష్ణ దేవరాయులు


ఆత్మకూరులో కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న బుడ్డా


విజయవాడ పశ్చిమలో కూటమి నేతలు తోడు రాగా భారీ ర్యాలీ నడుమ సుజనా చౌదరి అభివాదం


ఒంగోలులో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి

## చంద్రబాబుకి ఓటు వేయండి.. అభివృద్ధి నాంది పలకండి

**- టీడీపీ ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్**



కుప్పం చైతన్యరథం: కుప్పంలో ఓడిపోయే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కి ఓటు వేయకండి, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఓటు వేసి అభివృద్ధికి నాంది పలకండి, మీ ఓటు విలువ కాపాడుకోవాలని కుప్పం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మే నెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపొందుతారని ఆయన జోస్యం చెప్పారు. గత 35 సంవత్సరాలుగా కుప్పం ఎమ్మెల్యేగా గెలుస్తున్న చంద్రబాబుని ఓడించడం ప్రపంచంలో ఎవరి తరం కాదనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కుప్పంలో భరత్ ఓడిపోతాడనే విషయం అతనికే తెలుసని, అలాంటి భరత్‌కు ఓటు వేసి మీ ఓటు విలువ దిగజార్చుకోవద్దని ఆయన కుప్పం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కూటమి తరపున రాష్ట్రం అంతా ఒక మానిఫెస్టో ఉంటే, కుప్పం నియోజకవర్గానికే 20 పాయింట్లతో ఒక ప్రత్యేక మానిఫెస్టో త్వరలోనే చంద్రబాబు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కుప్పం ప్రజలు ఆలోచించి తమ ఓటును కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వేసి లక్ష ఓట్ల మెజారిటీతో ఆయనను గెలిపించాలని కంచెర్ల శ్రీకాంత్ కోరారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ శేషాద్రి



నాగలాపురం చైతన్యరథం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం సమక్షంలో నాగలాపురం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎడి శేషాద్రి, ఆయన కుమారుడు శ్యామ్ కుమార్ గురువారం పార్టీలో చేరారు. వీళ్లకు ఆదిమూలం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దినకరన్ సురేష్ నారాయణ వేబాక్కం సర్పంచ్ తేన్న రసు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి cmews.tdp@gmail.com

## టీడీపీ విజయం.. వైసీపీ పతనం ప్రారంభం కావాలి

**ఇన్ని రోజులు మనం పడ్డ బాధల్ని.. ఓటు రూపంలో చూపించాలి - మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు**



రాప్తాడు (చైతన్యరథం): కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచే తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది పడాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. తమ సెంటిమెంట్ ప్రకారం ముత్తవకుంట్ల గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలసి వెంకటాపురంలోని యల్లమ్మ ఆలయంలోను, పరిటాల ఘాట్ వద్ద పూజలు నిర్వహించిన తర్వాత నసనకోట సమీపంలోని శ్రీ తిరుమల దేవర దేవ స్థానం దగ్గర కుటుంబసభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముత్తవ కుంట్లకు చేరుకుని శ్రీరామాలయంలో కూడా గ్రామస్థులతో కలసి పూజలు చేసి.. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలిరోజు ప్రచారంలో పరిటాల సునీత మనవడు, శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముత్తవ కుంట్ల అన్నది మాకు మూడు దశాబ్దాలుగా ఉన్న సెంటిమెంట్ అన్నారు. ఇక్కడి నుంచి కార్యక్రమం ప్రారంభిస్తే విజయం కచ్చితంగా వస్తుందని అభిప్రాయ పడ్డారు. అందుకే తాము ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలు ఒక ఎత్తు.. ఈ గ్రామం మాత్రమే ఇంకో ఎత్తు అన్నారు. ఇక్కడ ఎంత మెజార్టీ వస్తుందన్నది ఆసక్తిగా చూస్తుంటారన్నారు. ఇన్ని రోజులు ఈ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులపై ఉన్న కసిని ఓటు రూపంలో చూపించాలన్నారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవి హయాం నుంచి మాకు సెంటిమెంట్ గా ముత్తవకుంట్ల నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని.. టిడిపికి మెజార్టీ ఎంత ఇస్తారన్నది మీరే నిర్ణయించుకోవాలన్నారు. ఈ సారి వారికి వేళ్ల మీద లెక్కించుకునే ఓట్లు మాత్రమే పడాలన్నారు. మీరంతా మాకు అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలని.. ఇక నుంచి జరగబోయే పూర్తి స్థాయి ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## చావో రేవో తేల్చు కుందాం..!

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి చైతన్యరథం: టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏకతాటిపై నిలబడి త్వరలో జరగబోవు ఎన్నికల్లో చావో రేవో తేల్చు కుందామని రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఖచ్చితంగా రాయచోటిలో టీడీపీ జెండా ఎగురు వేసేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమయం ఆసన్నమైంది అందరూ ఏకమవ్వాలంటూ టీడీపీ శ్రేణులను ఉత్తేజం పరుస్తున్నారు. గురువారం రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డి పల్లె మండలం, పందిళ్ళ పల్లె గ్రామంలో, సోమల వారిపల్లె, రాచపల్లి, హరిజనవాడ, తాటి మేకల పల్లె, దిండుపల్లె, కొక్కింటి వాండ్లపల్లె, కుప్పమాండ్లపల్లె, జే వడ్డీ పల్లె ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని కార్యకర్తలు అభిమానులతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేశారు. సోమల వారి పల్లె నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు. గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గ ప్రజా, సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదరించాల్సిందిగా కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు,టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే వైసీపీని వీడడం మంచిదని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో పలు కుటుంబాలు చేరారు. వీరిలో మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, వైసీపీ నాయకులు ఖాదర్ మోదీన్, లాల్ భాష రామేశ్వర, నాగేశ్వర, నాగార్జున, బాబ్జి, మహమ్మద్, రఫీ, రషీద్, అబ్దుల్లాబీ, రామయ్య కుటుంబాలు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే గ్రామాలను అభివృద్ధి చేయడమే కాకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని రాంప్రసాధ్ రెడ్డి అన్నారు.

## రైల్వే కోడూరులో టీడీపీ చేరిన 75 కుటుంబాలు

కడప చైతన్యరథం: రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీ బలిజపల్లి గ్రామంలో రైల్వే కోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి జనసేనా ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్, మంగంపేట సీనియర్ నాయకులు అధ్వర్యంలో 75 కుటుంబాలు టీడీపీ చేరారు. వీరిలో అరిగాలల గోవిందు, కొట్టూరు మని, కోటూరు రమణ, తిరుమలశెట్టి శ్రీను, గునిపటి శివ, సుబ్రమణ్యం, వెంకటరమణ, సుబ్బయ్య, బలు, సునీల్, యతిష్, గున, శివ, సంతోష్, తదితరులకు పార్టీ కండువా కప్పి ఆరవ శ్రీధర్ పార్టీలోకి ఆహ్వానించారు.



## సానుభూతి కోసమే గులకరాయి డ్రామా

**- బీసీ యువకుల్ని బలి చేయటం దారుణం!**

**- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**



చిత్తూరు (చైతన్యరథం): ప్రజల్లో సానుభూతి కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గులకరాయితో దాడి చేయించుకున్నారని, ఈ ఘటనలో బీసీ యువకుల్ని బలిచేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిపైనే దాడి జరిగితే అది పోలీసుల భద్రతా వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. పోలీసులు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అమాయకులైన బీసీ యువకుల్ని బలి చేస్తున్నారని మండిపడ్డారు. విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన బీసీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, ఈ కేసులో టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావును సైతం ఇరికించే ప్రయత్నం జరుగుతోందన్నారు. బీసీ వర్గానికి చెందిన అమాయకులపై కేసులు పెట్టి వేధించడం బాధాకరమని, రాబోయే రోజుల్లో ఇందుకు జగన్మోహన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి పీఠం కోసం నాటకాలు ఆడుతున్నారని, గతంలో ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణిస్తే తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని ఎమ్మెల్యేల చేత సంతకాలు సేకరించారని అన్నారు. 2018 అక్టోబరులో విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తి డ్రామా ఆడి పక్క రాష్ట్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నారని.. తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఘటనను చంద్రబాబుపై వేసి 2019 ఎన్నికల ముందు ప్రచారం చేసుకుని ప్రజలను నమ్మించి మోసగించి గెలిచారని అన్నారు. ప్రస్తుతం ఎలాగైనా తిరిగి అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనే దురుద్దేశంతో విజయవాడలో శనివారం గులకరాళ్ల దాడి నాటకం ప్రదర్శించారని ధ్వజమెత్తారు. గతంలో కోడికత్తి డ్రామా, బాబాయి హత్య ఘటనను జగన్ ఎన్నికల్లో వాడుకుని లబ్ధి పొందారని.. ప్రస్తుత ఎన్నికల్లోనూ అలానే ప్రజలను మోసగించి లబ్ధిపొందాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించి ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టాలని సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు.



## వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో చేరికలు

ప్రత్తిపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని రౌతలపూడి మండలంలోని ఏ.మల్లవరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ నేత లెక్కల రాము ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ, ఉప సర్పంచ్ రొంగల రాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ కాకి సత్యనారాయణ, ఆయన కుమారుడు కాకి రామకృష్ణ, సుర్ల సత్యనారాయణ మరికొంత మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆమె వారికి సూచించారు.

## అమ్మఒడితో పేరుతో మోసం చేసిన జగన్ రెడ్డి

### మండిపడ్డ మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): అమ్మఒడి రూ.15 వేలు పేరుతో ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13 వేలు వేసి మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందని టీడీపీ కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని ఆర్‌బీవంక గ్రామంలో మండల కన్వీనర్ హనుమంతు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్‌బీవంక, ఆర్‌బీవంక గొల్లలదొడ్డిలో కాలవకు శాలువా, పూలమాలలతో స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు జయరాంనాయక్, అరవింద్‌నాయక్, గిరిజప్ప, తమన్న, తిప్పేస్వామినాయక్‌తో పాటు పది కుటుంబాలు కాలవ శ్రీనివాసులు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకిల్ గాలి వీస్తోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, నియోజకవ ర్గంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. హేమ్లానాయక్, కాటా వెంకటేశులు, రాముడు, వెంకటేశులు, మాజీ జడ్పీటీసీ విజయకుమార్, సిద్దప్ప, వీరేష్, గిరిధర్‌నాయుడు, సోమశేఖర్, హనుమంతు, లచ్చన్నచౌదరి పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం శ్రమించండి

### శ్రేణులకు ముక్కా రూపానందరెడ్డి పిలుపు



రైల్వేకోడూరు (చైతన్యరథం): పుల్లంపేట మండలంలోతెలుగుదేశం పార్టీ తరపున రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలని రైల్వేకోడూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పుల్లంపేటలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అత్యధిక మెజారిటీ సాధించవచ్చునన్నారు. ప్రచార కమిటీలు ఏ విధంగా పనిచేయాలన్న విషయాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామస్థాయి నాయకులంతా 20 రోజుల పాటు కష్టపడి పనిచేస్తే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చూడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల అధ్యక్షుడు ఆరే సుధాకర్‌నాయుడు, ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు, క్లస్టర్ ఇనచార్జి పోలి జగదీశ్వర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు కేశినేని నారాయణ నాయుడు, లింగుట్ల వెంకటరమణ, దేవరకొండ నరసింహ, సీనియర్ నాయకులు ముమ్మినేని విజయ్‌కుమార్ చౌదరి, వెంకటసుబ్బయ్య యాదవ్, యూనిట్ ఇనచార్జి చుండు ఈశ్వరయ్య నాయుడు, ముద్ద గంగిరెడ్డి, ఆకేపాటి సుధాకర్‌రెడ్డి, కర్లం రాజానాయుడు, బాసినేని మనోహర్, కాకర్ల ప్రభాకర్, మురళిరెడ్డి, నరసాపురం శివాజీ, చిన్నం శివయ్య, ఎస్సీ నాయకులు గంగాధర్, కొండంపల్లె మల్లి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గులకరాయి డ్రామాతో బీసీ బిడ్డలను బలిచ్చే కుట్ర

- సానుభూతి రాజకీయాల కోసం బీసీల్ని బలిస్తామంటే చూస్తూ ఊరుకోం
- పోలీసులు అరెస్టు చేసిన బీసీ వడ్డెర బిడ్డలకు అండగా కోర్టు వద్దకెళ్లిన బీసీ నాయకులు



విజయవాడ (చైతన్యరథం): జగన్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం, సానుభూతి కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన బిడ్డల్ని రోజుకొకర్ని బలిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర వడ్డెర నాయకులు తెలుగుదేశం బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మల్లెల ఈశ్వరరావు ధ్వజమెత్తారు. విజయవాడలో జగన్ రెడ్డిపై గులకరాయి ఘటనలో సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన బీసీ వడ్డెర యువకుల్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. కోర్టు వద్దకు చేరుకున్నారు. అరెస్టు చేయబడ్డ వేముల సతీష్ వేముల దుర్గారావు ఇతరుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. భయపడొద్దని, న్యాయం జరిగే వరకూ తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. న్యాయవాది సలీంను కలిసి కేసు విషయాలు అడిగి తెలుసుకున్నారు. రాయి తగిన గయానికి జగన్ రెడ్డి చెబుతున్న గాయానికి అసలు పొంతనే లేదని న్యాయవాదులు, వైద్యులు, ఇతర నిపుణులు కూడా చెబుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామాతో దళిత యువకుడి జీవితాన్ని బలిచ్చారు. ఐదేళ్ల పాటు కనీసం కోర్టుకు కూడా హాజరవ్వకుండా, ఎన్ఐఏ కోర్టును కూడా తప్పు దోవ పట్టించారు. ఇప్పుడు ప్రీప్లాన్ గా చేసిన గాయాన్ని హత్యాయత్నంగా చిత్రీకరించి బీసీ బిడ్డను బలిచ్చేందుకు సిద్ధమవ్వడాన్ని తప్పుబట్టారు. జగన్‌రెడ్డి తన అధికారాన్ని ఫదిలం చేసుకోవడం కోసం రోజుకో బడుగు బలహీన వర్గాల ప్రజల్ని బలిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఒకసారి కోడికత్తి పేరుతో డ్రామాలాడితే ప్రజలు నమ్మారు. మరోసారి అదే విధమైన డ్రామాలాడితే జగన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు పిచ్చోళ్లు కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. జగన్ రెడ్డికి ఇలాంటి డ్రామాలు అలవాటుగా మారిపోయాయన్నారు. నా బీసీ... నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఆయా వర్గాలకు సమాధి కట్టే జగన్ రెడ్డి అహంకారానికి అదే వర్గాలు సమాధి కట్టబోతున్నారని వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలో..? అరాచకం కావాలో..? తేల్చుకోండి

- మైలవరం నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- పేదల సంక్షేమమే ఎమ్మెల్యే వసంత లక్ష్యం
- నియోజకవర్గంలో వసంత శిరీష విస్తృత ప్రచారం



మైలవరం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అండగా ఉన్నారని, పేదల సంక్షేమమే ఎమ్మెల్యే వసంత ప్రధాన లక్ష్యమని టీడీపీ నేత వసంత కృష్ణ ప్రసాద్ సతీమణి వసంత శిరీష పేర్కొన్నారు. గురువారం రాత్రి జి.కొండూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటిగా జి.కొండూరులో నాగేంద్రస్వామివారి ఆలయంలో పుట్ట సమీపంలో ఉన్న శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రజలకు అండగా ఉండి ఏ సమస్య వచ్చినా వెంటనే అక్కడ ప్రత్యక్షమయ్యేవారని చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేద ప్రజలకు అండగా ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపించినందున.. ప్రజలు విజ్ఞతతో ఆలోచిం చాలన్నారు. అభివృద్ధి కావాలో..? అరాచకం కావాలో..? కూల్చేవాళ్లు కావాలో.. నిర్మించే వాళ్లు కావాలో..? స్వర్ణ యుగం కావాలో.. చీకటి రాజ్యం కావాలో..? ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మహాకూటమి ఏర్పడేందుకు పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ఆయన ఆకాంక్షలు నెరవేర్చాలని, అభివృద్ధితో కూడిన సంక్షేమానికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారుజ ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొండప్రాంత వాసులతో ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న గద్దె అనురాధ, బొప్పన భవకుమార్




విజయవాడ (చైతన్యరథం): తెదేపా, జనసేన, భాజాపా అభ్యర్థులు గద్దె రామమోహన్ ను ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ ను ఎం.పిగా గెలిపించాలని కోరుతూ గురువారం రాత్రి 6వ డివిజన్లోని కొండ ప్రాంత వాసులతో జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొప్పన భవకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాచమళ్ల రాము, ఎచ్చెర్ల అనీల్, పోతిన వలస ఈశ్వర్, స్టీల్ ప్లేట్ సోమినాయుడుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... కొండ ప్రాంతాలలో గద్దె రామమోహన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన చేసిన అభివృద్ధి తప్ప. వైకాపా ప్రభుత్వంలో జరిగింది శూన్యమన్నారు. కొండ ప్రాంత వాసులకు మంచినీటి సమస్యను తీర్చేందుకు 4 చోట్ల ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులు నిర్మించిన ఘనత గద్దె రామమోహన్కి దక్కుతుందన్నారు. కొండ ప్రాంతాల్లో అధికంగా నివశించేది పేద ప్రజలు, కార్మికులని వారికి నేడు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను, ఎం.పిగా కేశినేని శివనాథను గెలిపించాలని ఆమె వారిని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా కొండ ప్రాంత ప్రజలకు కావలసిన మెట్లు, రైలింగ్, డ్రైనేజీ సమస్యలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తారని గద్దె అనురాధ వారికి హామీ ఇచ్చారు.



## వైసీపీ అభ్యర్థి అంబటి మురళిపై ఈసీ చర్యలు

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ టీడీపీ నేతల ఫిర్యాదు

పొన్నూరు (చైతన్యరథం): పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళిపై చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండా ఇటీవల అంబటి మురళి నియోజకవర్గంలోని పొన్నూరు మండలం ములుకుదురులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. దీనిపై తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. అంబటి మురళి ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు నిర్ధారించిన అధికారులు... ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు ఉత్తర్వులు జారీ చేశారు.

# కోలాహలంగా ఆదిరెడ్డి నామినేషన్

- వేలాదిగా తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- అందరి అభిమానానికి కృతజ్ఞుడను
- ఇక్కడ 50 వేలకుపైగా మెజార్టీ నాదే... రాష్ట్రంలో అధికారమూ కూటమిదే
- మీడియాతో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, వారి నివాసంలో సర్వమత ప్రార్థనల అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ జన సందోహంతో తిలక్ రోడ్డు సాయిబాబా మందిరం దగ్గర నుంచి భారీ ర్యాలీగా శ్యామలానగర్, గోరక్షణపేట, జాంపేట, దేవీచౌక్ మీదుగా గోకవరం బస్టాండ్ సమీపంలోని నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఆర్యాపురం బ్యాంకు మాజీ చైర్మన్ చల్లా శంకరరావులతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్వో కార్యాలయానికి చేరుకుని పలు పత్రాలు పూర్తి చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి తన నామినేషన్ పత్రాలు అందచేశారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ కూడా నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి సమర్పించారు.

**అందరి అభిమానానికి కృతజ్ఞుడను :**

రాజమండ్రి చరిత్రలో ఎన్నడు లేని విధంగా తన నామినేషన్ కార్యక్రమం జరిగిందని, తన నామినేషన్‌కు అశేషంగా తరలి వచ్చిన అందరికీ కృతజ్ఞుడను అని ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో అన్నారు. టీడీపీ- జనసేన- బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 20 వేల మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అశేషంగా తరలివచ్చారని అన్నారు. ప్రభుత్వంపై ఉన్న ఆగ్రహం ఇవాళ తన నామినేషన్ సందర్భంగా కళ్లకు కట్టినట్టు కనిపించిందన్నారు. కూటమి అభ్యర్థినైన తాను 50 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించబోతున్నానని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తన నామినేషన్ దృశ్యాలు మన రాజమండ్రి రీల్స్ స్టార్‌కు కనువిప్పు కలిగిస్తాయన్నారు.

**ఏం ముఖం పెట్టుకుని రాజమండ్రి వస్తున్నారు జగన్ :**

సంపూర్ణ మద్యపాద నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మహిళలను, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. మద్యపాన నిషేధం చేయకపోగా దానిపై వచ్చే ఆదాయంతోనే పాలన సాగించి, కల్తీ మద్యం, చెత్త బ్రాండ్లు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలు తీశారని మండిపడ్డారు. ఇంకా ఏముఖం పెట్టుకుని రాజమండ్రి వస్తున్నారు జగన్ అని ప్రశ్నించారు.

**అబ్బాయ్ మా భరత్‌కు ఏం లేదు అనే మాటలు వద్దు..!**

రాజమండ్రి వస్తే వచ్చారు కానీ... అబ్బాయ్ మా భరత్ రామ్ వద్ద ఏం లేదు... చాలా పేద వాడు అనే మాటలు చెప్పొద్దని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. పలు నియోజకవర్గాల్లో యాత్ర సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో అక్కడి అభ్యర్థులను పాపం మా వాళ్లకు దగ్గర ఏం లేదు... చాలా పేదవాళ్లంటూ జగన్ ఇలాగే వెనకేసుకు వచ్చారని గుర్తు చేశారు. ఇక్కడి రీల్స్ స్టార్ మార్గాని భరత్ రామ్ చేసిన అవినీతి తెలిసీ కూడా అవే పదాలు వాడొద్దంటూ హితవు పలికారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో 50 వేలకు పైగా మెజార్టీతో ఇక్కడ విజయం సాధించేది తానేనని, రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది తమ కూటమేనని ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

**దారిపొడవునా పూల వర్షమే :**

నామినేషన్ వేసేందుకు భారీ జనసందోహంతో వెళ్లిన ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పువ్వులతో స్వాగతం పలికారు. తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయం దగ్గర నుంచి గోకవరం బస్టాండ్ సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయం వరకూ ఆయనకు పువ్వులతో స్వాగతం పలికారు. ఆయన వెంట అధిక సంఖ్యలో టీడీపీ- జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నరసరావుపేట నియోజక వర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి పి.సరోజినికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబును టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మీరవాలిలు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మీడియాతో మాట్లాడుతూ నరసరావుపేట కుటమి నాయకులు,కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని డాక్టర్ చదలవాడ అరవింద బాబు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలని,బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ,టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,కపిలవాయి విజయ్ కుమార్,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మన్నవ మోహన్ కృష్ణ,వేల్పుల సింహాద్రి యాదవ్,షేక్ మీరవాలి,కొట్ట కిరణ్,న్యాయవాదులు చంద్ర ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ నామినేషన్ దాఖలు



గన్నవరం (చైతన్యరథం) : నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. గన్నవరం నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. వెంకట్రావ్ ను పరిమి అజయ్ కుమార్, కొల్లా ఆనంద్ లు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. యార్లగడ్డకు డమ్మీ అభ్యర్థిగా వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరి గురువారం ఉదయం నామినేషన్ వేశారు. ఆమె ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో కుటమి నాయకులు కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గన్నవరంలో మెజార్టీ వైసీపీ శ్రేణులు, గన్నవరం అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని యార్లగడ్డ వ్యక్తం చేశారు. కాగా ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ జనసందోహం నడుమ మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## మహిళల ఆర్థిక మెరుగు తెలుగుదేశంతోనే !

- రానున్న ఎన్నికలలో కూటమి గెలుపులో మహిళలే కీలకం
- ఆత్రేయపురం మండల మహిళల ఆత్మీయ సమావేశంలో సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నాడు చంద్రబాబునాయుడు చేసిన కృషి వల్లే మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి రాజు ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల మహిళల ఆత్మీయ సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఇంటికే పరిమితమైన మహిళలను అన్ని రంగాలలో ముందుంచి మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి గెలుపులో మహిళలే కీలకం అని రాష్ట్రానికి చంద్రబాబు నాయుడి నాయకత్వం, పవన్ కళ్యాణ్ మద్దతు,మోదీ సహకారం అవసరమనే మహిళలు గుర్తించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల,కరెంటు ఛార్జీలు పెరుగుదల వంటి వాటితో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందుల నుండి బయటపడాలంటే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావలసిన ఆవశ్యకత వుందని తెలిపారు.మన భవిష్యత్తును తీర్చిదిద్దుకునే పనిలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులైన నన్ను,గంటి హరీష్ మధూర్ ను గెలిపించాలని సత్యానందరావు కోరారు.

ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు(గబ్బర్ సింగ్), దుగ్గిరాల సుబ్బలక్ష్మి నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు, సత్తిరాజు ఉషారాణి నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్, ముదునూరి పద్మావతి మండల మహిళా అధ్యక్షురాలు, జీ. సుధ ఆత్రేయపురం సర్పంచ్, కరుటూరి విశ్వేశ్వరి అంకంపాలెం ఉపసర్పంచ్. ఎస్ కుమారి. జెఎస్పీ రమాదేవి జెఎస్పీ సరుకుల మహాలక్ష్మి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విధ్వంసకర జగన్ పాలనకు విముక్తి పలకాలి

- త్వరలోనే ప్రజాపాలన రాబోతోంది - ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం (చైతన్యరథం): ఐదేళ్ల విధ్వంసకర జగన్ పాలన నుంచి విముక్తి పలికేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిరాజు) అన్నారు. ముమ్మిడి వరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం నీలపల్లి, జార్జిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని దాట్ల సుబ్బరాజు నిర్వహించారు. తొలుత నీలపల్లి గ్రామంలో నీలపల్లమ్మ తల్లిని దర్శించు కుని పూజలు చేశారు. అక్కడి నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే విధ్వంసం మొదలయ్యిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు వైసీపీ పాలనతో తీవ్ర విఘాతం కలిగిందన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన పోయేందుకు ఈ ఎన్నికల ద్వారా ప్రతీ ఒక్కరూ చైతన్యవంతుల్కై ఓటుహక్కును వినియోగించుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేయలన్నారు. అంధకారంలోకి వెళ్లిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును తిరిగి మరలా గాడిలో పెట్టేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలన అత్యవసరమన్నారు. అతి త్వరలోనే ప్రజాపాలన రాబోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ముమ్మిడివరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఇసుక ఉచితం

## – నిర్మాణ రంగానికి చేయూతనిస్తాం : ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం రాగానే మళ్లీ ఉచిత ఇసుక విధానం తీసుకుని వస్తామని, నిర్మాణ రంగానికి చేయూతనిస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. విస్తారంగా లభించే సహజ వనరు అయిన ఇసుకను బంగారం కంటే ఖరీదుగా మార్చిన జగన్‌రెడ్డి శాండ్ మాఫియాకు త్వరలోనే అంత పలకబోతున్నామన్నారు ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో తీరప్రాంత ప్రజలకు పూర్తి ఉచితంగా, కాస్త దూరంగా ఉన్నవారికి రూ.1000కే ట్రాక్టర్ ట్రక్కు ఇసుక దొరికిన పరిస్థితి నుంచి ఇవాళ ట్రక్కుకు రూ. 5వేలు పెట్టిన దొర్కకపోవడానికి వైకాపా ఎమ్మెల్యేలు, నేత దోపిడీనే కారణమని విమర్శించారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట 34వ వార్డు సాంబశివనగర్, 38వ వార్డు వైఎస్సార్ కాలనీకి చెందిన 40 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రత్తిపాటి. వారంతా 34వ వార్డు నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అయనకు గజమాల వేసి స్వాగతించారు. ద్విచక్రవాహనం నడిపి తెలుగుదేశం శ్రేణులను ప్రత్తిపాటి ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో హద్దుఅదుపు లేని ఇసుకదోపిడీ వల్ల పేదల సొంతింటికలలు ఆగిపోవడంతో పాటు నిర్మాణరంగంపై ఆధారపడిన 25లక్షల మంది భవననిర్మాణ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. అదే సమయంలో వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఆగిపోవడం వల్ల నిర్మాణరంగం కోలుకోలేని విధంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. వీటికి పరిష్కారంగానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మళ్లీ ప్రజలందరికీ ఉచితంగానే ఇసుక అందించాలని నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. దాంతోబాటే ఆగిపోయిన అమరావతిని తిరిగి పరుగులు పెట్టించడం, పెట్టబడులు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం అందించాలనే ఆలోచనలో తమ అధినేత ఉన్నారన్నారు ప్రత్తిపాటి.

# టీడీపీలో చేరిన వైసీపీ నేత తాళ్ళూరి శివ

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** పట్టణం 16వ వార్డు చెరువు బజారుకు చెందిన వైసీపీ నాయకుడు తాళ్లూరి శివ టీడీపీలో చేరారు. నియోజకవర్గ టీడీపీ నేతలు శ్రీరాం చినబాబు, నూకల కుమార్ రాజా సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నేతలు శివ పార్టీలోకి రావడంతో సొంతగూటికి చేరుకున్నట్లు అయిందన్నారు.

గతంలో వైసీపీ నాయకుల బెదిరింపులు తాళలేక ఆ పార్టీలో చేరడం జరిగిందని, వైసీపీ విధానాలు నచ్చకే నేడు టీడీపీలో చేరుతున్నట్లు తాళ్లూరి శివ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, తాళ్లూరి సోమయ్య, ఓర్సు పెద్ద వీరన్న, ఉత్తపల్ల వెంకటేశ్వరరావు, బత్తుల బుజ్జి, చింతల సత్యం, వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# సత్తెనపల్లి టీడీపీలోకి భారీగా చేరికలు

## - ఆహ్వానించిన కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం) :** పట్టణం 22వ వార్డుకు చెందిన మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పసుపులేటి ఓంకార్... కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం టీడీపీలో చేరారు. అయినతో పాటు మరో 20 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు సైతం టీడీపీలో చేరారు. నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఓంకార్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీ కూటమితోనే సాధ్యమని కన్నా వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ ఐదేళ్ల పరిపాలన సాగిందని, నిత్యం దాడులతో అరాచకం సృష్టిస్తున్నారని, వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండప్రాంత వాసులతో ఆత్మీయ సమావేశం

## - పాల్గొన్న గద్దె అనురాధ, బొప్పన భవకుమార్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** తెదేపా, జనసేన, భాజాపా అభ్యర్థులు గద్దె రామమోహన్ను ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ ను ఎం.పిగా గెలిపించాలని కోరుతూ గురువారం రాత్రి 6వ డివిజన్లోని కొండ ప్రాంత వాసులతో జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొప్పన భవకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాచమళ్ల రాము, ఎచ్చెర్ల అనీల్, పోతిన వలస ఈశ్వర్, స్టీల్ ప్లేట్ సోమినాయుడుల ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. కొండ ప్రాంతాలలో గద్దె రామ్మోహన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన చేసిన అభివృద్ధి తప్పా, వైకాపా ప్రభుత్వంలో జరిగింది శూన్యమన్నారు. కొండ ప్రాంత వాసులకు మంచినీటి సమస్యను తీర్చేందుకు 4 చోట్ల ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులు నిర్మించిన ఘనత గద్దె రామమోహన్కి దక్కుతుందన్నారు. కొండ ప్రాంతాల్లో అధికంగా నివశించేది పేద ప్రజలు, కార్మికులని వారికి నేడు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను, ఎం.పిగా కేశినేని శివనాథ్‌ను గెలిపించాలని ఆమె వారిని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా కొండ ప్రాంత ప్రజలకు కావలసిన మెట్లు, రైలింగ్, డ్రైనేజీ సమస్యలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తారని గద్దె అనురాధ వారికి హామీ ఇచ్చారు. బొప్పన భవకుమార్ మాట్లాడుతూ.. గద్దె రామ్మోహన్ లాంటి మంచి వ్యక్తులను గెలిపించుకుంటే అ గెలుపు ప్రజలు మేలు చేస్తుందే గాని, కీడు చేయదన్నారు. అలాగే ఎం. పిగా కేశినేని శివనాథ్ను గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, పల్లి దుర్గా ప్రసాద్, గుమ్మడి గురుప్రసాద్, వడ్డేపల్లి కేశవ్, పిట్టల గోవింద్, ఎం.ఆర్.కె ప్రసాద్, అమర్నేని కరుణకుమారి, పడాల వాసు తదితరులు ఉన్నారు.

# దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి

## – రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు,నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : సీఎం జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు,నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ మండిపడ్డారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వైఎస్ఆర్సీపీ దళిత ద్రోహు ల పార్టీ అని మరోసారి రుజువు అయ్యింది. జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారు.మండపేట నుంచి తోట త్రిమూర్తులు అనే వ్యక్తికి ఆశ్రయం ఇచ్చింది. ప్రస్తుతం ఆయన్ను కోర్టు దోషిగా తేల్చింది. అని నెహ్రూ పేర్కొన్నారు. దళిత వ్యతిరేక నాయకులకు జగన్ పార్టీ బహిరంగంగా ఆశ్రయం కల్పిస్తుంది. 1996లో జరిగిన "శిరోముండనం" కేసులో విశాఖపట్నం కోర్టు వెలువరించిన తీర్పులో వైసీపీ నాయకులు తోట త్రిమూర్తులకు శిక్ష విధించింది. నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. కానీ దళితులను అవమానపరిచిన హత్యలు చేసిన వారిని అందలం ఎక్కిస్తున్నారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు రక్షణ లేకుండా పోయింది. అని నెహ్రూ అన్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగుగంటలపాటు చిత్రహింసలు పెట్టారు.దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారు. రాష్ట్రంలో దళితులపై ఇటువంటి సంఘటన జరుగుతున్న పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధితుడ్ని అని వాపోయారు.జగన్ జమానాలో దళితులపై అణచివేత, దుశ్చర్యలకు ఇంతకు మించిన పరాకాష్ట మరొకటి ఉండదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి.

ఎన్ సీఆర్ బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7 వ స్థానంలో ఉంది. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారులపై దాడులు జరగ్గా, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు.అస్పృశ్యత పేరుతో నంద్యాల జిల్లా మునగాల గ్రామంలోని సుంకులమ్మ ఆలయంలోకి వెళ్లకుండా అవమానించి, అడ్డుకున్నారని మల్లెపోగు నరహరి అనే దళిత (మాదిగ) యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ జంబులయ్య, మరికొందరు నరహరిని కాలితో తన్ని ఆలయంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొలంలో పనిచేస్తున్న దళిత అంగన్‌వాడీ కార్యకర్తపై కొత్తపల్లి ఎస్ఐ మురీసతాజ్ దుర్భాషలాడారు. ఆమెను శారీరకంగా, మాటలతో వేధించి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు. కొత్తపల్లి ఎస్ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ర్యాలీ చేపట్టినా ప్రయోజనం లేకపోయింది. 2020లో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 39 మంది చిన్నారులు సహా మొత్తం 111 మంది ఎస్సీ మహిళలు వేధింపు లకు గురయ్యారు. దళితులపై ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో రోజుకో దాడి జరుగుతుంది. ప్రభుత్వం తప్పులను ప్రశ్నిస్తే వారిపై అన్యా యంగా దాడి చేస్తున్నారు. శిరోముండనాలు, హత్యలు, వేధింపు లు, దమనకాండలకు పాల్పడుతున్నారు. కాకినాడ జిల్లా టీడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ధారా ఏసురత్నం, గండేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెదపాటి శుభకర్, రాష్ట్ర అంగన్వాడీ విభాగం ఉపాధ్యక్షురాలు పోలినాటి ధర్మానందకుమారి, జగ్గంపేట మండలం ఎస్సీ సెల్ కార్యదర్శి వీరభద్రల జగన్, జగ్గంపేట టౌన్ టీడిపి అధ్యక్షురాలు గెద్దాడ సత్య వేణి తదితరులు పాల్గొన్నారు.

# ఓగూరు ఎస్సీకాలనీలో టీడీపీలోకి చేరికలు



**కందుకూరు (చైతన్యరథం):** మండలం ఓగూరు ఎస్సీ కాలనీలో.. వైసీపీకి చెందిన పలు కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. ఎస్సీ కాలనీ నాయకులు ఏపూరి మాలకొండయ్య, కొండలరావు బల్లికూర వెంకటేశ్వర్లు, ఏపూరి మాలకొండయ్య, అంద్రా మాల్యాద్రి ల అధ్వర్యంలో వీరు పార్టీలో చేరగా... నాగేశ్వరరావు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఓగూరులో జరిగిన కార్యక్రమంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, గుళ్ళా శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండపేటలో కాపుల ఆత్మీయ సమావేశం విజయవంతం

- వైకాపా ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్‌కు రూపాయి కూడా కేటాయించని వైనం
- చంద్రబాబు కాపులకు కేటాయించిన 5 శాతం ఈబిసి రిజర్వేషన్‌ను రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్
- కాపుల విదేశీ విద్యా విధానం రద్దు
- పోలవరం ప్రాజెక్ట్ అసెంబ్లీలో డైలాగులకు మాత్రమే పరిమితం
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం): సూర్య కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాపుల ఆత్మీయ సమావేశం విజయవంతమైంది. కాపులు నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి సంగీత వెంకటరెడ్డి, వంగవీటి మోహన్ రంగ, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ చాలా మంది మేము కాపు నాయకులం అని చెప్పుకుంటూ తిరిగేవారు ఈ వైసీపీ ప్రభుత్వంలో కాపులకు జరిగిన అభివృద్ధి ఏంటో తెలియజేయాలన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అప్పట్లో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 10% ఈబిసి రిజర్వేషన్లు కల్పిస్తే అందులో ఐదు శాతం కాపులకు కేటాయించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. అయితే పోరాడి సంపాదించుకున్న ఆ రిజర్వేషన్ సైతం రద్దు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వనికి మాత్రమే దక్కుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కాపు విదేశీ విద్యా విధానంను పూర్తిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీరుగార్చారని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతోమంది కాపు విద్యార్థిని, విద్యార్థులు విదేశాల్లో విద్యాభ్యాసానికి వెళ్లగా తర్వాత వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో అనేకమంది కాపు పేద విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ కు సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2వేల కోట్లు చేస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇచ్చింది లేదన్నారు. కాపు భవనాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇన్ని విధాలుగా కాపులను అణచివేతకు గురిచేసిన వైసిపి ప్రభుత్వం సిగ్గు లేకుండా కాపుల మద్దతు కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకవేళ కాపులు వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తే బస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకున్నట్టేనని ఆయన ఎద్దేవా చేశారు. ఉన్న రాజధాని కట్టలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులంటూ ఊరేగి అసలు రాజధాని లేని రాష్ట్రాన్ని చేశారన్నారు. చంద్రబాబు నాయుడు 70 శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టును సైతం అసెంబ్లీ సాక్షిగా ఈ సంవత్సరంలో పూర్తి చేస్తాం, ఆ సంవత్సరంలో పూర్తి చేస్తామంటూ డైలాగులు చెప్పడంతోనే కాలం వెళ్లబుచ్చారని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాన అక్కడ పనులేవి పూర్తి కాలేదని ఆయన అన్నారు. అదేవిధంగా కాపుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం లోనే జరిగిందని కాపులంతా తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని ఆయన అన్నారు. కాపులంతా కలిసికట్టుగా జనసేన, తెలుగుదేశం, బిజెపి, కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావును తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి తామంత కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ మాట్లాడుతూ.. పక్క నియోజకవర్గం రామచంద్రపురం నుండి వచ్చిన తోట త్రిమూర్తులు పార్టీలు మారుతూ ఏ విధంగా గెలిచారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కాపు నాయకులు సంగీత వెంకటరెడ్డి, జక్కంపూడి రామ్మోహన్ రావులతో ఆయనకు ఎంతో మంచి సాన్నిహిత్యం ఉండేదని ఆయన అన్నారు. అదేవిధంగా కాపులకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో కాపులకు ద్వారపూడి, కేశవరం కి సంబంధించి ఒకటి, కోరుమిల్లి, అంగర గ్రామాలకు ఒకటి, రెండు కళ్యాణ మండపాలు కట్టాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ తనకంటే ముందు గతంలో చేసిన ప్రతీ ఎమ్మెల్యే కూడా ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన ఐదు సంవత్సరాలు అందర్నీ కలుపుకునే ముందుకు సాగేవారని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు మండపేట నియోజకవర్గం లో ఈ నాయకుడు వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదని ఆయన చెప్పారు. రామచంద్రపురం నియోజకవర్గంలో కాపులంతా మిమ్మల్ని నమ్ముకునే ఉంటే నమ్ముకున్న వారిని వదిలేసి మండపేట ఏ విధంగా వచ్చారని ఆయన ప్రశ్నించారు. కాపులకు ఏ అవసరం వచ్చినా తాను ఖచ్చితంగా ముందుండి నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా వేగుళ్ల లీలా కృష్ణ అడిగిన కళ్యాణ మండపాలను కూడా ఆయన పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయికి అడ్డగా మారిందని ఆయన అన్నారు. దీని వలన ఎంతో భవిష్యత్తు ఉన్న యువత పాడైపోతున్నారని రాబోయే కూటమి ప్రభుత్వంలో దీనిని పూర్తిగా హరికడతమని అన్నారు. మండపేట నియోజకవర్గం లో ఎవరికీ హాని చెయ్యని వ్యక్తిగా ఎంతో మంచి పేరు ఉన్నా వేగుళ్ల జోగేశ్వరరావును అఖండ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాపు నాయకులు, కాపు సామాజిక వర్గ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసం - వికాసం మధ్యే ఎన్నికలు

### : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ఆంధ్రరాష్ట్రంలో ఈ సారి జరిగే ఎన్నికలు విధ్వంసం- వికాసం మధ్యే జరుగుతున్నాయని, ప్రజలు విధ్వంసం కావాలో, వికాసం కావాలో ఆలోచించి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. తెదేపా, జనసేన, బి.జె.పి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎం.పిగా కేశినేని శివనాథ్ను గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం 13వ కృష్ణానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గద్దె రామ్మోహన్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బిజెపి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి రాజధాని అవశ్యకతను, కూటమి ప్రభుత్వం వచ్చాక అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గద్దె రామ్మోహన్‌కు అడుగడునా ప్రజలు హారతులిస్తూ నీరజనాలు పలికారు. డప్పు కళాకారుల వాయిద్యాలతో, కార్యకర్తల ఉత్సాహభరిత నృత్యాలతో ఎన్నికల ప్రచారం కోలాహలంగా జరిగింది.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. విజయవాడ నగరం అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగేందుకు అందరూ కూడా సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఘనమైన మెజార్టీ ఇచ్చి రాజధాని కావాలని తెలియజేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్రమోడీ ముందుకు సాగుతున్నారన్నారు. రాజధాని ఉంటేనే అందరికీ ఉపాధి ఉంటుందని, చిన్న చిన్న చిరువ్యాపారులు సైతం జగన్ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు లోన్లు రద్దు చేశారని, మైనార్టీలకు అందించే పథకాలు రద్దు చేశారని, యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి నడిరోడ్డున నిలబెట్టి, విధ్వంసంతో కూడిన పాలన చేస్తున్న వారిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహన్ గెలుపు ఖాయమైందని, గద్దెకు మహిళలు హారతులు పట్టి ఆశీర్వదిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తి కూడా ఎదురొచ్చి గద్దెకు తమ మద్దతును తెలియజేసి, గద్దెను, కేశినేని చిన్నిలను గెలిపిస్తామని చెబుతున్నారన్నారు. జనసేన నాయకులతో పాటు ప్రజలు కూడా కూడా స్వచ్ఛంధంగా గద్దె రామమోహన్ ప్రచారంలో పాల్గొని ఆయన గెలుపులో వారి వంతు కృషి చేస్తున్నారన్నారు.

బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశంలో-రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందని, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చాన్నారు. తూర్పులో గద్దె రామమోహన్ హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనేది ఆయనకు ప్రచారంలో వస్తున్న ప్రజాస్పందనే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, రామాయణపు కోటి, శొంఠి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస్, శొంఠి సాయిలక్ష్మి, నూతి శ్రీను, మానస, కల్పన, రాజేశ్వరి, హారిక తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు, తెదేపాపై నమ్మకంతోనే వాలంటీర్లు పార్టీలో చేరుతున్నారు

### : ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): తెలుగుదేశంపై నమ్మకంతోనే వాలంటీర్లు పార్టీలో చేరుతున్నారని.. ఆ పార్టీ నాయకురాలు ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామము నుంచి వాలంటీర్లు తెలుగుదేశంలో చేరారు. వాలంటీర్లకు సౌమ్య పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. వాలంటీర్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరితో పాటుగా విశ్రాంత అధ్యాపకులు గంగవరపు వెంకట నరసింహారావు, 18 కుటుంబాలు టీడీపీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ప్రసాదు, గుత్తికొండ రాంబాబు నేతృత్వంలో వైసీపీని వీడి టిడిపి లో చేరారు. వీరందరికీ ఎన్డీఏ కుటుంబం ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం లోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి అధికారంలోకి వస్తుందని, రూ.10 వేలు జీతం వస్తుందన్న భరోసాతోనే వారంతా పార్టీలో చేరారని పేర్కొన్నారు. తెదేపాపై నమ్మకంతో చేరినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే.. ఓటమి భయంతోనే వైకాపా నేతలు అనసవర విమర్శలకు దిగుతున్నారని, ఓట్లు అడిగే ముందు నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీలపై దాడులు పెరిగిపోయాయని, దీనికి సంబంధించి వైసీపీ నాయకులకు కోర్టుల్లో శిక్షలు పడినా ముఖ్యమంత్రి వారిని ఒక్క మాటైనా అనకుండా పక్కన పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. వైసీపీకి ఓటువేయాలనుకున్న వారు ఒక్కసారి ఆలోచించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ధ్యేయమన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి కొమ్మి బ్రదర్స్..

### - చేజెర్ల మండలం నుండి వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు నివాసంలో వారి తమ్ముళ్లు కొమ్మి. రమేష్ నాయుడు, కొమ్మి. సిద్దుల నాయుడు , కొమ్మి.ప్రసాద్ నాయుడు , కొమ్మి వెంకటేశ్వర్లు నాయుడు, వైఎస్ఆర్సీపీని వీడి నేడు తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరి అందరితో పాటు చేజెర్ల మండలానికి చెందిన అన్ని గ్రామల నుంచి సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు నేడు టీడీపీలో చేరారు.. వీరందరికీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్, ఆత్మకూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, తాకల్లారి గిరి నాయుడు, కొమ్మి లక్ష్మయ్య నాయుడు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా అహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# నేడే తొలిదశ పోలింగ్

- 102 లోక్‌సభ స్థానాలకు ఓటర్ల తీర్పు
- అరుణాచల్, సిక్కిం అసెంబ్లీలకు కూడా
- సర్వం సిద్ధం చేసిన ఎన్నికల సంఘం
- 21 రాష్ట్రాల్లో పోలింగ్..
  బరిలో 8మంది కేంద్రమంత్రులు




**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల తొలిఘట్టం శుక్రవారం ప్రారంభం కానుంది. మొత్తం ఏడు దశల్లో నిర్వహిస్తున్న ఎన్నికల్లో తొలిదశకు కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం శ్రీకారం చుట్టనుంది. మొత్తం 102 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. తొలి దశలో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు సహా 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని లోక్‌సభ సీట్లకు పోలింగ్ జరగనుంది. అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కూడా తొలిదశలోనే జరగనుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని అసెంబ్లీ 60 స్థానాలు, సిక్కింలోని 32 స్థానాలకు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. బుధవారం సాయంత్రమే ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది.

**బరిలో ఉద్ధండులు**

తొలిదశ ఎన్నికల్లో రాజకీయ ఉద్ధండులు పోటీపడుతున్నారు. వీరిలో ఎనిమిది మంది కేంద్ర మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ ఉన్నారు. బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి గడ్కరీ వరుసగా మూడోసారి నాగపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. రెండుసార్లు గెలిచిన ఆయన మూడోసారి విజయం కోసం ప్రయత్నిస్తున్నారు. 2014లో ఆయన ఏడు సార్లు ఎంపీగా గెలిచిన విలాస్ ముత్తెంవార్‌ను 2.84 లక్షల ఓట్ల మెజారిటీతో ఓడించారు. 2019లో 2.16 లక్షల మెజారిటీతో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ నానా పటోల్‌పై విజయం దక్కించుకున్నారు. కేంద్ర మంత్రుల్లో కిరెన్ రిజిజు అరుణాచల్ ప్రదేశ్ వెస్ట్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. రిజిజు ప్రధాన ప్రత్యర్థి అరుణాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ నబం తుకి. శర్బానంద్ సోనోవాల్ అసోంలోని డిబ్రుగఢ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యూపీలోని ముజఫర్ నగర్ నుంచి సంజీవ్ బలియాన్ పోటీ చేస్తున్నారు. సమాజ్ వాదీ పార్టీ నుంచి హరీంద్రమాలిక్, బీఎస్పీ నుంచి దారా సింగ్ ప్రజాపతి బరిలో ఉన్నారు. ఉధంపూర్ నుంచి వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న జితేంద్రసింగ్ హ్యాట్రిక్ కోసం తపిస్తున్నారు. భూపేంద్ర యాదవ్ రాజస్థాన్ లోని అల్వార్ నుంచి పోటీలో ఉన్నారు. సిట్టింగ్ ఎంపీ బాలక్‌నాథ్‌ను పక్కన పెట్టిమరీ బీజేపీ ఈయనకు అవకాశం ఇచ్చింది. రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి అర్జున్‌రామ్ మేఘ్వాల్ బరిలో ఉన్నారు. ఈయనపై కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి గోవింద్‌రామ్ మేఘ్వాల్ పోటీచేస్తున్నారు.

తమిళనాడులోని నీలగిరి నియోజకవర్గం హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ నుంచి కేంద్ర మంత్రి, బీజేపీ నేత ఎల్.మురుగన్, డీఎంకే నేత, సిట్టింగ్ ఎంపీ ఏ. రాజా పోటీ చేస్తున్నారు.

తమిళనాడులోని శివగంగ నియోజకవర్గం మరింత ఆసక్తిగా మారింది. ఇక్కడ నుంచి కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు, సిట్టింగ్ ఎంపీ కార్తి కాంగ్రెస్ తరఫున బరిలో ఉన్నారు.

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కూడా తొలిదశలోనే అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. చెన్నై దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 2019లో తూత్తుకుడి నుంచి పోటీ చేసిన తమిళిసై డీఎంకే అభ్యర్థి కనిమొళి చేతిలో పరాజయం పాలయ్యారు.

మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు నకుల్ నాథ్ ఛింద్వారా నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ కమల్‌నాథ్ కుటుంబానికి 1980 నుంచి ఎదురన్నదే లేకపోవడం గమనార్హం.

త్రిపురలో హైఓల్టేజ్ సీటుగా పేరున్న పశ్చిమ త్రిపుర నుంచి మాజీ సీఎం బిప్లబ్ దేబ్, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ ఆశిషకుమార్ తలపడుతున్నారు.

రాజస్థాన్‌లోని చురు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా రెండు సార్లు ఒలింపిక్ పసిడి పతాన్ని కైవసం చేసుకున్న జావెలిన్ త్రో క్రీడాకారుడు దేవేంద్ర ఝఝారియా పోటీ చేస్తున్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు.

తొలి దశలో బీజేపీ 77 స్థానాల్లో పోటీ చేస్తుండగా ఎన్డీయే పక్షాలు 23 చోట్ల బరిలో ఉన్నాయి.

ఇండియా కూటమిలో కాంగ్రెస్ 57 స్థానాల్లో, మిత్రపక్షాలు 42 చోట్ల పోటీలో ఉన్నాయి.

తొలి దశలో అరుణాచల్ ప్రదేశ్‌లోని 2, ఉత్తరాఖండ్ 5, అసోం 5, బిహార్ 4, ఛత్తీసగఢ్ 1, మధ్యప్రదేశ్ 6, మహారాష్ట్ర 5, మేఘాలయ 2, మణిపూర్ 2, మిజోరాం 1, నాగాలాండ్ 1, రాజస్థాన్ 12, సిక్కిం 1, తమిళనాడు 39, త్రిపుర 1, యూపీ 8, పశ్చిమ బెంగాల్ 3, అండమాన్, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కొక్కస్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

**102 స్థానాల్లో మైకులు బంద్!**

తొలిదశ పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల ప్రచారం బుధవారం సాయంత్రంతో ముగిసింది. షెడ్యూల్ కన్నా ముందు నుంచే ఆయా రాష్ట్రాల్లో ప్రచార హోరును పెంచిన రాజకీయ పార్టీలు తొలిదశ ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకు అదే జోరును కొనసాగించాయి. ప్రధాని మోదీ బుధవారం అసోంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించి బీజేపీ రూపొందించిన 'వికసిత విజన్'ను ఆయన ఆవిష్కరించారు.

## ఉద్దేశపూర్వకంగానే మామిడిపండ్లు, స్వీట్లు తింటున్న కేజ్రీవాల్ : ఈడీ ఆరోపణ



**న్యూఢిల్లీ:** మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ కోసం ఉద్దేశపూర్వకంగానే మామిడిపండ్లు, స్వీట్లు తింటున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. టీలో ఎక్కువ పంచదార వంటి చర్యల ద్వారా షుగర్ లెవల్స్ పెంచుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని విమర్శించింది. తన బ్లడ్ షుగర్ లెవల్స్ హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని అరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తన షుగర్ లెవల్స్‌ను నిరంతరం పర్యవేక్షించాలని, వారానికి మూడుసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన వైద్యుడ్ని సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ఈడీ తరుపు న్యాయవాది జోహెబ్ హొస్సేన్ కోర్టులో వాదనలు వినిపించారు. షుగర్ లెవల్స్ పెంచుకునేందుకు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా మామిడిపండ్లు, స్వీట్లు తింటున్నారని ఆరోపించారు. షుగర్ లెవల్స్ హెచ్చుతగ్గుల సాకుతో బెయిల్ కోరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని కోర్టుకు తెలిపారు. మరోవైపు ఈడీ న్యాయవాది జోహెబ్ వ్యాఖ్యలపై అరవింద్ కేజ్రీవాల్ తరపు న్యాయవాది వివేక్ జైన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాను ఆకట్టుకునేందుకు ఈడీ ఇలాంటి ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. కేజ్రీవాల్ పిటిషన్‌ను ఉపసంహరించుకుని సరైన పిటిషన్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. దీంతో కేజ్రీవాల్ డైట్‌కు సంబంధించి మెడికల్ రిపోర్ట్ ఇవ్వాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## ఇరాన్ స్వాధీనం చేసుకున్న షిప్‌లోని భారత మహిళ తిరిగి రాక



**తిరువనంతపురం:** ఇరాన్ స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ కార్గోషిప్‌లో 17 మంది భారతీయ సిబ్బంది ఉన్న సంగతి తెలిసిందే. ఆ సిబ్బందిలోని కేరళ మహిళ స్వదేశానికి చేరుకున్నది. భారతీయ డెక్ క్యాడెట్ ఆన్ టెస్సా జోసెఫ్ గురువారం తన రాష్ట్రానికి తిరిగి వచ్చింది. కొచ్చిన్ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో స్థానిక పాస్‌పోర్ట్ అధికారి ఆమెను రిసీవ్ చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

కాగా, ఇరాన్ ప్రభుత్వం, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం సమిష్టి కృషితో కేరళలోని త్రిసూర్‌కు చెందిన భారతీయ డెక్ క్యాడెట్ ఆన్ టెస్సా జోసెఫ్ గురువారం కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు సురక్షితంగా చేరుకుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల 13న ఇరాన్ ఆర్మీ స్వాధీనం చేసుకున్న ఆ కార్గో షిప్‌లో ఉన్న మిగతా 16 మంది భారతీయ సిబ్బంది సంక్షేమం, వారిని స్వదేశానికి రప్పించేందుకు ఇరాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది.

## ప్రవాసీయుల మద్దతు కోసం బీజేపీ వినూత్న ప్రచారం

### 'NRI4NAMO' కార్యక్రమం ప్రారంభం

**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం కోసం బీజేపీ వినూత్నతకు పెద్ద పీట వేస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియా సైన్యాన్ని రంగంలోకి దింపిన బీజేపీ.. ఎన్ఆర్ఐల మద్దతు కూడగట్టేందుకు సిద్ధమవుతోంది. గడిచిన 10 ఏళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధి తోపాటు, ఎన్ఆర్ఐల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. వారి ఓట్లు కొల్లగొట్టే ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఎన్ఆర్ఐలతో బీజేపీని అనుసంధానించడానికి 'NRI4NAMO' కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించింది. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా మార్గదర్శకత్వంలో ఆ పార్టీ విదేశ్ విభాగం చొరవ తీసుకుంది. ఎన్నికల్లో బీజేపీకి ప్రచారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తదితర సమాచారాన్ని ఇందులో ఇస్తారు. ఎన్ఆర్ఐలను వారి సంబంధిత నియోజకవర్గాలతో కనెక్ట్ చేయడానికి 91 8076707532 (వాట్సాప్ /మొబైల్) అనే నంబర్ ఇచ్చారు.

**ఈ నంబర్ ఎందుకంటే..**

2024 సార్వత్రిక ఎన్నికలలో స్వచ్ఛందంగా పాల్గొనాలని అనుకునే ఎన్నారైలకు కమ్యూనికేషన్‌ని సులభతరం చేయడానికి బీజేపీ 'NRI4NAMO' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసీలను బీజేపీ ప్రచారంతో అనుసంధానం చేయడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి సహకారాన్ని ఉపయోగించ డం బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోంది. బీజేపీ విదేశీ వ్యవహారాల విభా గం చీఫ్ విజయ్ చౌతైవాలే మాట్లాడుతూ.. దేశంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియను గమనించేందుకు ప్రపంచవ్యాప్తంగా 25కిపైగా రాజకీయ పార్టీలకు తాము ఆహ్వానం పంపినట్లు తెలిపారు. అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలి చిందని.. ఆ పార్టీ ఎన్నికల్లో చూపించే ప్రభావంపై ప్రపంచ దేశా లకు ఎంతో ఆసక్తి ఉందని అన్నారు. విదేశీ పార్టీలకు ఇక్కడ ఎన్ని కలు జరిగే విధానంపై ఆసక్తి ఉంటుందని అందుకే ఆహ్వానిం చినట్లు చెప్పారు.




## సబ్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ పరీక్ష విజయవంతం



**న్యూఢిల్లీ:** స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన టెక్ సబ్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను ఇవాళ డీఆర్డీవో అధికారులు విజయవంతంగా పరీక్షించారు. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లో ఉన్న ఐటీఆర్ కేంద్రంలో ఈ పరీక్ష జరిగింది. రక్షణ శాఖ ఈ పరీక్షకు చెందిన అప్‌డేట్ ఇచ్చింది. అనుకున్నట్లు అన్ని సబ్‌సిస్టమ్స్ పనిచేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. క్రూయిజ్ మిస్సైల్ వెళ్లిన మార్గాన్ని క్షుణ్ణంగా స్టడీ చేశారు. రేడార్, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్, టెలిమెట్రీ ద్వారా మిస్సైల్ పర్ఫార్మెన్స్‌ను మానిటర్ చేశారు. వేర్వేరు లొకేషన్లలో ఈ టెస్ట్ జరిగింది. భారతీయ వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30-ఎంకే ఐ విమానం కూడా క్షిపణి మార్గాన్ని మానిటర్ చేసింది. ఈ పరీక్ష ద్వారా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ప్రొపల్షన్ వ్యవస్థను కూడా స్టడీ చేశారు. బెంగుళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ ఈ సిస్టమ్‌ను డెవలప్ చేసింది. అడ్వాన్స్‌డ్ ఏవియానిక్స్, సాఫ్ట్‌వేర్‌ను ఆ మిస్సైల్‌లో పొందుపరిచారు. బెంగుళూరులోని డీఆర్డీవోకు చెందిన ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ దీన్ని డెవలప్ చేసింది. వివిధ డీఆర్డీవో ల్యాబ్‌ల నుంచి ఈ క్షిపణి పరీక్షను శాస్త్రవేత్తలు పరిశీలించారు.